విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 58 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-

# స్థానిక ఎన్నికల షెడ్యూల్ రేపే?..

## దసరా తర్వాత ఎప్పుడైనా నోటిఫికేషన్

## ఇప్పటికే సిద్ధంచేసిన యంత్రాంగం!



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి




హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 26 లేదా 27న జారీ అవుతుందా? దసరా తర్వాత ఏ క్షణమైనా నోటిఫికేషన్ విడుదల అవుతుందా? అంటే రాష్ట్రంలో అధికార యంత్రాంగం వడివడిగా చేపట్టిన ఎన్నికల ముందస్తు కసరత్తు దానికి సంకేతంగా కనిపిస్తున్నది. దసరా తర్వాత ఏ క్షణమైనా ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేస్తుందని సమాచారం. చట్టబద్ధంగా నిలుస్తుందా? లేదా? అన్నదానితో సంబంధం లేకుండా హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఏర్పాట్లకే సిద్ధమవుతున్నది. ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం తన సంసిద్ధతను తెలుపుతూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి నేడో, రేపో లేఖ రాసే అవకాశం ఉన్నది. రిజర్వేషన్ల వివరాలను అందించనున్నట్టు సమాచారం. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లపై శుక్రవారం ఉదయం శనివారం జీవో జారీ చేస్తారని, ఆ జీవోతోపాటు షెడ్యూల్ ఒకే సమయంలో వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలుస్తున్నది. ఎన్నికల ప్రక్రియను ఒకసారి మొదలుపెట్టిన తర్వాత కోర్టులు పెద్దగా జోక్యం చేసుకోకపోవచ్చన్న భావనతో అధికారులు ఉన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పంపిన బిల్లు ఇంకా ఆమోదం పొందలేదు. ఈ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నది. ఈ నేపథ్యంలో బీసీల రిజర్వేషన్ల కోసం జీవో ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తుండగా, డ్రాఫ్ట్ జీవోను ఇప్పటికే సిద్ధంచేశారు. న్యాయ, సంక్షేమ శాఖ ల కార్యదర్శుల పరిశీలన కూడా పూర్తయి సీఎంవోలో ఉన్నది. 26న స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ ఇచ్చి దసరా తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలని భావిస్తున్నట్టు తెల్సింది. హైకోర్టు ఈనెల 30లోపు స్థానిక ఎన్నికలు నిర్వహించాలని చెప్పిన నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియను మొదలు పెట్టామని ప్రభుత్వం కోర్టుకు చెప్పుకునేందుకు 26న షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉన్నట్టు చెప్తున్నారు.

- రేపు, ఎల్లుండి పోలింగ్ అధికారులకు శిక్షణ

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ అధికారుల(పీవో)ను నియమించాలని అన్ని కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి లేఖలు రాశారు. నియమించిన పీవోలకు రెండు రోజులపాటు జిల్లాల వారీగా శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ నెల 26, 27న డివిజన్ల వారీగా శిక్షణ ఏర్పాట్లు చేశారు.



వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 58 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-



## ఐరాసలో నాకు అవమానం జరిగింది..

- సీక్రెట్ సర్వీస్ దర్యాప్తు చేపట్టాలి.
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**న్యూఢిల్లీ-- ప్రజా స్వేచ్ఛ**

ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు చేదు అనుభవం ఎదురైన విషయం తెలిసిందే. ఐక్యరాజ్య సమితికి మంగళవారం సతీమణి మెలానియాతో కలిసి వెళ్లిన ఆయన.. జనరల్ అసెంబ్లీ 80వ సమావేశంలో ప్రసంగించారు. అయితే, జనరల్ అసెంబ్లీలో ప్రసంగించేందుకు వెళ్లే క్రమంలో తనకు ఎదురైన చేదు అనుభవాలపై ట్రంప్ తాజాగా

-మిగతా 3 లో




# నేటి నుంచి మద్యం టెండర్లు

## రాష్ట్రంలో 2,620 షాపులకు నోటిఫికేషన్

- రిజర్వేషన్లకు కుల ధ్రువీకరణ తప్పనిసరి!
- ముందస్తుగానే టెండర్లు నిర్వహిస్తున్న సర్కారు
- అక్టోబర్ 23న లక్కీ డిప్ ద్వారా కేటాయింపు.
- గ్రామాల్లో రాత్రి 10 గంటల వరకు వైన్ షాపులు క్లోజ్
- జిహెచ్ఎంసి పరిధిలో రాత్రి 11 వరకు ఛాన్స్..

**హైదరాబాద్ - ప్రజా స్వేచ్ఛ**

తెలంగాణ రాష్ట్రంలో కొత్త మద్యం దుకాణాల ఏర్పాటు, కేటాయింపు ప్రక్రియకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం తాజాగా జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మొత్తం 2,620 మద్యం దుకాణాల లైసెన్సుల కోసం (శుక్రవారం) దరఖాస్తుల స్వీకరణ మొదలు కానుంది. ఈ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ అక్టోబర్ 18వ తేదీ వరకు కొనసాగనుంది. అర్హులైన అభ్యర్థులు ఈ గడువులోగా తమ దరఖాస్తులను సమర్పించవచ్చు.

-మిగతా 3 లో

**దరఖాస్తు ఇలా**

| | | |
|---|---|---|
| ప్రారంభం | : | సెప్టెంబర్ 26, 2025 |
| చివరి తేదీ | : | అక్టోబర్ 18, 2025 |
| లక్కీ డిప్ | : | అక్టోబర్ 23, 2025 |
| షాపుల వాలిడిటీ | : | డిసెంబర్ 01, 2025 నుంచి నవంబర్ 30, 2027 |

**లైసెన్సు ఫీజు ఇలా**

| జనాభా | దరఖాస్తు ఫీజు (రూపాయల్లో) |
|---|---|
| 5 వేల లోపు | 50 లక్షలు |
| 5 వేల నుంచి 50 వేలు | 55 లక్షలు |
| 50 వేల నుంచి లక్ష | 60 లక్షలు |
| 1 లక్ష నుంచి 5 లక్షలు | 65 లక్షలు |
| 5 లక్షల నుంచి 20 లక్షలు | 85 లక్షలు |
| 20 లక్షలకు పైగా | 1 కోటీ 10 లక్షలు |




## గ్రూప్-1 విజేతలకు 27న నియామకపత్రాలు

- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత
- సీఎస్ రామకృష్ణారావు వెల్లడి

**హైదరాబాద్,- ప్రజా స్వేచ్ఛ**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్ -1 అభ్యర్థులకు ఈనెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే నియామక పత్రాలు అందించనున్నట్టు- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వెల్లడించారు. శనివారం సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నత అధికారులతో సి.ఎస్. టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రూప్-1 ద్వారా ఎంపి-కై-న 563 మంది అభ్యర్థులకు అపాయింటెమంట్ ఆర్డర్లు అందిస్తారని సిఎస్ తెలిపారు. దాదాపు 18 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర మంత్రులందరినీ కూడా ఆహ్వానిస్తున్నట్టు- సి.ఎస్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం

-మిగతా 3 లో



## వందే భారత్ రైళ్లు వచ్చేస్తున్నాయ్..!

- అక్టోబర్ 15న దూసుకెళ్లనున్న లగ్జరీ రైలు..!

**న్యూఢిల్లీ,**

భారతీయ రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా వివిధ మార్గాల్లో ఈ రైళ్లు దూసుకెళ్తున్నాయి. ప్రయాణికుల నుంచి సెమీ హైస్పీడ్ రైళ్లకు ఆదరణ లభిస్తున్నది. ఈ నేపథ్యంలో భారతీయ రైల్వేశాఖ సరికొత్తగా అంతర్జాతీయ సదుపాయాలతో వందే భారత్ స్లీపర్ వెర్షన్ రైళ్లను ప్రవేశపెట్టబోతున్నది. ఈ రైలు ట్రయల్ రన్‌ను సైతం వివిధ మార్గాల్లో విజయవంతంగా నిర్వహించింది. తాజాగా వందే భారత్ స్లీపర్ వెర్షన్‌పై కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక అప్‌డేట్ అందించారు. స్లీపర్ రైళ్ల కార్యకలాపాలు అక్టోబర్ 15 తర్వాత ప్రారంభమవుతాయని తెలిపారు. రెండు రేక్ డెలివరీల కోసం భారత రైల్వేలు నిరీక్షిస్తున్నాయని.. ఈ క్రమంలో ప్రారంభోత్సవంలో కాస్త ఆలస్యం జరుగుతోందన్నారు.

-మిగతా 3 లో



## కాంగ్రెస్ పాలనలో ప్రజలపై పన్నుల భారం

- కొన్ని రాజకీయ పార్టీలు దేశ ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నాయి
- కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో పన్నుల ద్వారా భారీ దోపిడీ
- తన ప్రభుత్వం పన్నులను గణనీయంగా తగ్గించింది
- ప్రధాని నరేంద్ర మోదీ

**హైదరాబాద్**

జీఎస్టీ రేట్ల తగ్గింపు అంశంపై కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష పార్టీలు ప్రజలను తప్పుదారి పట్టించాయని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. టూత్‌పేస్ట్ నుంచి ట్రాక్టర్ల వరకు ప్రతి వస్తువు ధరలపై పన్నుభారం తగ్గిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాల హయాంలో పన్ను దోపిడీ జరిగిందన్న ఆయన.. భారీ పన్నులతో ప్రజలపై భారం మోపారని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడురోజుల కిందట జీఎస్టీ సంస్కరణలు అమలులోకి వచ్చాయని, ఇది

-మిగతా 3 లో

## సచివాలయంలో ఘనంగా బతుకమ్మ

- వేడుకలకు హాజరైన మంత్రులు సీతక్క, సురేఖ

**హైదరాబాద్,**

డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను గురువారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవాలలో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆటపాటలతో సంబరాలు చేశారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో సచివాలయ ఉన్నతాధికారులు,

-మిగతా 3 లో





## అల్పపీడన ప్రభావంతో మళ్లీ వర్షాలు

- రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు
- హైదరాబాద్ వాతావరణకేంద్రం హెచ్చరిక
- ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా వాన

3 లో

## దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

### రూ.30 వేల కోట్లతో రోడ్ల నిర్మాణానికి కేంద్రం ఆమోదం

- రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం
- రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్టానికి మంజూరు
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో రహదారులపై చర్చ
- మీడియా సమావేశంలో వెల్లడించిన కిషన్ రెడ్డి
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ఫోబియా పట్టుకుందని విమర్శలు




**న్యూఢిల్లీ, - ప్రజా స్వేచ్ఛ**

దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర చాలా కీలకమని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధికి సరైన అడుగులు పడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..వివిధ రాష్ట్రాలతో తెలంగాణకు జాతీయ రహదారులు అనుసంధానం అయ్యాయని, జాతీయ రహదారుల నిర్వహణ వల్ల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలియజేశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై తెలంగాణ రహదారులపై చర్చించానని, రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన

-మిగతా 3 లో

## తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలకు సుప్రీంకోర్టు హెచ్చరిక..!



- తల్లిదండ్రులకు పట్టించుకోకపోతే వెళ్ళగొట్టొచ్చు
- తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ బాధ్యత వారి కుమారులు, కుమార్తెలదే

**న్యూఢిల్లీ**

చిన్నప్పుడు కంటికి రెప్పలా కాపాడి, తమ ఉజ్వల భవితకు బాటలు వేసిన తల్లిదండ్రుల విషయంలో కొందరు పిల్లలు కఠినంగా వ్యవహరిస్తున్నారు. తల్లిదండ్రుల వద్దు కానీ.. వాళ్లు సంపాదించిన ఆస్తి మాత్రం కావాలని పట్టుబడుతున్నారు. అలాంటి వాళ్లను తాజాగా సుప్రీంకోర్టు హెచ్చరించింది. తన కుమారుడు తమ సంరక్షణ బాధ్యతలు చూసుకోవడం లేదంటూ మహారాష్ట్రకు చెందిన 80 ఏళ్ల వృద్ధ జంట సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 2023లో ఈ వృద్ధ జంట కుమారుడి నుంచి పోషణ ఖర్చులు అందేలా చూడాలని.. అలాగే తమ ఆస్తులు తమకు చెందేలా చూడాలని కోరుతూ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. నెలకు రూ.3000తో పాటు ఆ వృద్ధ జంట ఇంటిని ఖాళీ చేయాలని కుమారుడికి తీర్పునిచ్చింది.

-మిగతా 3 లో

## బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

- వాటాల తేడాలు రావడంతోనే కేసీఆర్ కుటుంబంలో కల్లోలం
- ఆ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు : మహేశ్‌కుమార్‌గౌడ్

**న్యూఢిల్లీ, - ప్రజా స్వేచ్ఛ**

బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో నూకలు చెల్లాయని, ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యమని ఆశాభావం వ్యక్తంచేశారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను వంతులవారీగా పంచుకున్నారని.. ఇప్పుడు వాటాల దగ్గర తేడా రావడంతో కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

-మిగతా 3 లో



## స్థానిక ఎన్నికలపై బీఆర్ఎస్ అప్రమత్తం

- నేతలను అలర్ట్ చేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ముఖ్యనేతలతో కేటీఆర్, హరీష్ రావుల టెలి కాన్ఫరెన్స్

**హైదరాబాద్, - ప్రజా స్వేచ్ఛ**

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా జరిగే అవకాశం ఉందన్న సమాచారంతో బిఆర్ఎస్ అప్రమత్తం అయ్యింది. పార్టీ శ్రేణులను,కార్యకర్తలను అలర్ట్ చేసింది. ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సూచించారు. పార్టీ నేతలతో కేటీఆర్, హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సన్నాహక

-మిగతా 3 లో




# వివాహిత ఆస్తి అత్తింటికే..

**పుట్టింటి వారికి చెందదు**

**ఎందుకంటే ..పెండ్లయ్యాక మహిళ గోత్రం మారుతుంది**

**వారసత్వ హక్కులపై సుప్రీంకోర్టు కీలక తీర్పు**



**న్యూఢిల్లీ – ప్రజా స్వేచ్ఛ**

భర్త, పిల్లలు లేని ఓ హిందూ మహిళ వీలునామా రాయకుండా మరణిస్తే ఆమె ఆస్తి అత్తింటివారికే చెందుతుందని, పుట్టింటి వారికి కాదని సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఎందుకంటే వివాహం అనంతరం మహిళ గోత్రం మారుతుందని కోర్టు పేర్కొన్నది. హిందూ వారసత్వ చట్టం, 1956లోని సెక్షన్ 15(1)(బీ)ని సవాలు చేస్తూ దాఖలైన ఓ పిటిషన్‌పై విచారణ సందర్భంగా బుధవారం సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ సెక్షన్ ప్రకారం వీలునామా రాయకుండా హిందూ మహిళ మరణిస్తే, ఆమెకు భర్త, పిల్లలు లేకపోతే ఆమె ఆస్తి ఆమె భర్తకు చెందిన వారసులకు చెందుతుంది.చట్టంలో ఇమిడి ఉన్న సాంస్కృతిక ఛట్రాన్ని అర్థం చేసుకోవాలని జస్టిస్ బీవీ నాగరత్న నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం పిటిషనర్లకు గుర్తు చేసింది. వాదించడానికి ముందు మీరు కొన్ని గుర్తుంచుకోవాలి. ఇది హిందూ వారసత్వ చట్టం. హిందూ అంటే అర్థం ఏమిటి. హిందూ సమాజం ఎలా నియంత్రించబడుతుంది.. లాంటి పదాలన్నీ మీకు నచ్చకపోవచ్చు. కాని కన్యాదానం జరిగినప్పుడు ఆమె గోత్రం మారుతుంది. ఆమె ఇంటిపేరు మారుతుంది. ఆమె భర్త నుంచి మనోవర్తి కోరవచ్చు అని ధర్మాసనం పేర్కొంది.దక్షిణ భారతదేశంలోని సంప్రదాయాలను జస్టిస్ నాగరత్న ప్రస్తావిస్తూ దక్షిణాది వివాహాలలో వధువు గోత్రం మారిపోయినట్లు అక్కడే ప్రకటించడం జరుగుతుందని, ఈ సంప్రదాయాలన్నిటినీ విస్మరించలేమని అన్నారు. మహిళకు వివాహం జరిగిన తర్వాత హిందూ చట్టం ప్రకారం ఆమె బాధ్యత భర్త, అతని కుటుంబం మీదనే ఉంటుందని ధర్మాసనం తెలిపింది. ఆమె తన తల్లిదండ్రులు లేదా సోదరుల నుంచి మనోవర్తిని కోరదని జస్టిస్ నాగరత్న తెలిపారు. వివాహమైన మహిళ బాధ్యత ఆమె భర్త, అత్తమామలు, పిల్లలు, భర్త కుటుంబానికే చెందుతుందని చెప్పారు. మహిళకు పిల్లలు లేని పక్షంలో ఆమె వీలునామా రాయవచ్చని జస్టిస్ నాగరత్న తెలిపారు.

**ఇది వివక్షాపూరితం: కపిల్ సిబల్**

పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ చట్టంలోని ఈ సెక్షన్ ఏకపక్షం, వివక్షాపూరితంగా అభివర్ణించారు. వీలునామా రాయకుండా ఓ పురుషుడు మరణిస్తే అతని ఆస్తి అతని కుటుంబానికే చెందుతుంది. మహిళ పేరున ఉన్న ఆస్తి మాత్రం ఎందుకు ఆమె పిల్లలు, ఆమె భర్త కుటుంబానికే చెందుతుంది అని సిబల్ ప్రశ్నించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం న్యాయపరమైన నిర్ణయంతో సంప్రదాయాలు మార్చడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. .

# కులగణనలో పాల్గొనడంతప్పనిసరి కాదు

**సమాచారం కోసం ప్రజలపై సర్వేయర్లు ఒత్తిడి చేయరాదు**

**కర్ణాటక హైకోర్టు కీలక ఆదేశం**




**బెంగళూరు– ప్రజా స్వేచ్ఛ**

కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన కుల గణనగా వ్యవహరించే సామాజిక–ఆర్థిక, విద్యాపరమైన సర్వేకు సంబంధించి రాష్ట్ర హైకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. సర్వేలో పాల్గొనడం తప్పనిసరి కాదని స్పష్టం చేసిన హైకోర్టు ప్రజలు తమ వివరాలు అందచేయడం ఐచ్ఛికం మాత్రమే అని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం ఓ బహిరంగ ప్రకటన జారీచేయాలని ఆదేశించింది.వివరాలు చెప్పాలంటూ ప్రజలను సర్వేయర్లు ఒత్తిడి చేయరాదని కూడా కోర్టు ఆదేశించింది. సేకరించిన సమాచారాన్ని గోప్యంగా భద్రపరచాలని, వెనుకబడిన తరగతుల కమిషన్‌కు మాత్రం అది అందుబాటులో ఉండాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను పాటిస్తామని అంగీకరిస్తూ అఫిడవిట్ సమర్పించాలని కమిషన్‌ని ఆదేశించిన హైకోర్టు.. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# రూ.62,370 కోట్లతో 97 తేజస్ ఫైటర్ జెట్లు

**హెచ్ఏఎల్‌తో రక్షణ శాఖ భారీ ఒప్పందం**




**న్యూఢిల్లీ, – ప్రజా స్వేచ్ఛ**

స్వదేశీ యుద్ధ విమానాల కొనుగోలులో అత్యంత భారీ ఒప్పందాన్ని రక్షణ శాఖ గురువారం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్ఏఎల్)తో కుదుర్చుకుంది. రూ.62,370 కోట్ల విలువైన ఈ ఒప్పందం కింద 97 తేజస్ ఎంకే–1ఏ యుద్ధ విమానాలను రక్షణ శాఖకు హెచ్ఏఎల్ సరఫరా చేయాల్సి ఉంటుంది.ఒప్పందంలో భాగంగా 68 సింగిల్–సీట్ యుద్ధ విమానాలను, 29 ట్విన్–సీట్ ట్రెయినీ విమానాలతోపాటు వాయుసేనకు ఉపయోగించే పరికరాలను హెచ్ఏఎల్ అందచేయాల్సి ఉంటుంది. తాజా ఒప్పందానికి ఆగస్టు 19న ప్రధాని అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ కమిటీ సమావేశం ఆమోదం తెలిపింది.

# వాంగ్‌చుక్ సంస్థ లైసెన్స్ రద్దు

**న్యూఢిల్లీ, – ప్రజా స్వేచ్ఛ**



లద్దాఖ్ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ ఏర్పాటు చేసిన స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ మూవ్‌మెంట్ ఆఫ్ లద్దాఖ్‌కు గతంలో జారీ చేసిన ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్‌ను కేంద్ర ప్రభుత్వం గురువారం రద్దు చేసింది. ప్రభుత్వేతర సంస్థలు విదేశీ నిధులను స్వీకరించేందుకు అవకాశం కల్పించే చట్టాన్ని ఈ సంస్థ పదేపదే ఉల్లంఘించినట్లు తెలిపింది.వాంగ్‌చుక్‌పై

**సీబీఐ దర్యాప్తు**

వాంగ్‌చుక్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) దర్యాప్తు ప్రారంభమైంది. ఆయన ఏర్పాటు చేసిన హిమాలయన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్స్ లద్దాక్ (హెచ్ఐఏఎల్)కు వస్తున్న నిధులపై దర్యాప్తు రెండు నెలల క్రితం ప్రారంభమైందని సీబీఐ అధికారులు చెప్పారు. ఆయన ఈ ఏడాది ఫిబ్రవరి 6న పాకిస్థాన్‌లో పర్యటించడంపై కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలని, రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. దీని కోసం ఆయన ఇటీవల నిరాహార దీక్ష చేశారు.

# లద్ధాఖ్‌లో ఆందోళనలు.. 50 మంది అరెస్ట్

**న్యూఢిల్లీ, – ప్రజా స్వేచ్ఛ**



లద్ధాఖ్ కి రాష్ట్రహోదా కల్పించడంతోపాటు, ఆరో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకారులు బుధవారం లెహ్‌లో నిర్వహించిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులు స్థానిక బీజేపీ కార్యాలయాన్ని, ఓ వాహనాన్ని తగలబెట్టి, విధ్వంసానికి పాల్పడ్డారు. ఈ నిరసనల్లో నలుగురు మరణించగా, 90 మందికిపైగా గాయపడ్డారు. లెహ్ నగరంలో అధికారులు కర్ఫ్యూ విధించారు.బుధవారం జరిగిన హింసలో పాల్గొన్న వారందరిపై చర్యలు తీసుకోవాలన్న లెఫ్టినెంట్ గవర్నర్ కవిందర్ గుప్తా ఆదేశాలతో పోలీసులు రంగంలోకి దిగారు. గురువారం తెల్లవారుజామున లెహ్‌లో పోలీసులు సోదాలు చేపట్టారు. ఈ సోదాల్లో అల్లర్లలో పాల్గొన్న 50 మందిని అరెస్ట్ చేశారు. మరోవైపు లెహ్ నగరంలో అధికారులు కర్ఫ్యూ విధించారు. సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసులతో పాటూ శాంతి భద్రతలను కాపాడేందుకు ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీసులను మోహరించారు. మరోవైపు కార్గిల్‌లోనూ ఆంక్షలు విధించారు.

# భారత అమ్ముల పొదిలో మరో అత్యాధునిక క్షిపణి

**రైలు నుంచి అగ్నిప్రైమ్ ప్రయోగం**



**న్యూఢిల్లీ– ప్రజా స్వేచ్ఛ**

భారత అమ్ముల పొదిలో మరో అత్యాధునిక క్షిపణి చేరింది. 2 వేల కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగల అగ్ని ప్రైమ్ క్షిపణిని రైలు ఆధారిత మొబైల్ లాంచర్ నుంచి విజయవంతంగా పరీక్షించారు. ఈ విజయంతో దేశంలోని ప్రతి మూల నుంచి క్షిపణులను ప్రయోగించగలిగే సత్తా భారత్‌కు సమకూరింది.స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ (ఎస్ఎఫ్‌సీ) సహకారంతో డీఆర్‌డీవో ఈ మధ్యంతర శ్రేణి అగ్ని ప్రైమ్ మిసైల్‌ను బుధవారం విజయవంతంగా పరీక్షించింది. రైల్ నెట్‌వర్క్ నుంచి క్షిపణులను ప్రయోగించే దేశాల జాబితాలో భారత్ చేరింది.

# రానున్న 25 ఏళ్లలో. 75 శాతం పెరగనున్న క్యాన్సర్ మరణాలు

**న్యూఢిల్లీ – ప్రజా స్వేచ్ఛ**




రాబోయే 25 ఏళ్లలో క్యాన్సర్ మరణాలు 75 శాతం పెరగనున్నట్లు ద లాన్సట్ జర్నల్ తన నివేదికలో పేర్కొన్నది. ఆ మరణాల సంఖ్య 18.6 మిలియన్లుగా ఉండనున్నది. వయసు మీదపడిన జనాభా పెరగడం కూడా ఓ కారణంగా భావిస్తూ రిపోర్టు ఇచ్చారు. కొత్త క్యాన్సర్ కేసుల సంఖ్య 61 శాతానికి పెరగనున్నది. 2050 నాటికి కొత్త క్యాన్సర్ కేసుల సంఖ్య 30.5 మిలియన్లుగా ఉండనున్నది. 1990 నుంచి క్యాన్సర్ మృతుల సంఖ్య 74 శాతానికి పెరిగినట్లు పరిశోధకులు అంచనా వేశారు.దిగువ, మధ్య తరగతి దేశాల్లో కేసుల సంఖ్య అధికంగా ఉన్నట్లు గుర్తించారు. 1990 నుంచి 2023 మధ్య ఇండియాలో క్యాన్సర్ రోగుల సంఖ్య 26.4 శాతం పెరిగినట్లు రిపోర్టు తేల్చింది. ప్రపంచంలోనే ఇది అత్యధిక సంఖ్యగా భావిస్తున్నారు. చైనాలో క్యాన్సర్ కేసుల సంఖ్య 18.5 శాతం పడిపోతున్నట్లు గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా 40 శాతం క్యాన్సర్ మరణాలకు 44 రిస్క్ ఫ్యాక్టర్లు కారణమని పరిశోధకులు భావిస్తున్నారు.పొగాకు, అనారోగ్యకరమైన ఆహారం, అధిక బ్లడ్ షుగర్ లాంటివి కొన్ని కారణాలని, వీటిని అదుపు చేసుకోవచ్చు అని నివేదికలో తెలిపారు.

# ఉద్యోగాల భర్తీ ఇంకెప్పుడు?

**సిద్ధూ సర్కార్‌పై నిరుద్యోగుల ఆగ్రహం**



**ధార్వాడ్,– ప్రజా స్వేచ్ఛ**

ఖాళీలను భర్తీ చేయాలని డిమాండు చేస్తూ వందలాది మంది నిరుద్యోగ యువకులు గురువారం కర్ణాటకలోని ధార్వాడ్‌లో రోడ్లపైకి వచ్చి నిరసన తెలియచేశారు. తమ నిరసనలో భాగంగా నిరుద్యోగ యువజనులు ఆర్టీరియల్ జంక్షన్, జూబ్లీ సర్కిల్‌ని అడ్డగించడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులకు నాలుగు గంటలు పట్టింది.అఖిల కర్ణాటక విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఈ నిరసన ప్రదర్శన జరిగింది. ధార్వాడ్‌లోని వివిధ కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందుతున్న ఉద్యోగార్థులు వందలాదిగా శ్రీనగర్ నుంచి కాలేజ్ రోడ్డు వైపు కదిలారు. అక్కడి నుంచి జుబిలీ సర్కిల్ చేరుకుని నిరసన తెలిపారు. వివిధ శాఖలలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయనందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

# ప్రభుత్వానికి గవర్నర్ బాస్ కాదు

**కేరళ ప్రభుత్వంటెక్స్ట్‌బుక్ పాఠాలు**



**న్యూఢిల్లీ – ప్రజా స్వేచ్ఛ**

గవర్నర్ల వ్యవహార శైలిపై ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలో వివిధ రూపాలలో నిరసనలు వ్యక్తమవుతుండగా పినరయి విజయన్ నేతృత్వంలోని కేరళ ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి గవర్నర్ రాష్ట్రానికి బాస్ కారంటూ పిల్లల పాఠ్యపుస్తకాలలో ఓ అధ్యాయాన్ని చేర్చి ప్రస్తుత గవర్నర్ రాజేంద్ర అర్లేకర్, ఆయనకు ముందు ఉన్న ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్ పట్ల తన అసమ్మతిని వినూత్నంగా తెలియచేసింది.10వ తరగతి సోషల్ సైన్స్‌లో గవర్నర్ అధికారాలు, విధులపై కేరళ ప్రభుత్వం బుధవారం ఓ మాడ్యూల్‌ని చేర్చింది. గవర్నర్ ప్రజల చేత ఎన్నిక కాని ఓ నామమాత్ర వ్యక్తని, అసలైన అధికారాలు ముఖ్యమంత్రి సారథ్యంలోని రాష్ట్ర మంత్రివర్గానికే ఉంటాయని ఈ మాడ్యూల్‌లో ప్రభుత్వం అభివర్ణించింది.

# వెనిజులాలో భారీ భూకంపం..

**భయంతో పరుగులు తీసిన జనం..**

**కారాకస్– ప్రజా స్వేచ్ఛ**

దక్షిణ అమెరికా దేశమైన వెనిజులాలో భారీ భూకంపం వచ్చింది. గురువారం తెల్లవారుజామున (భారత కాలమానం ప్రకారం) 6.2 తీవ్రతతో భారీ ప్రకంపణలు చోటుచేసుకున్నాయి. జులియా రాష్ట్రంలోని మెనేగ్రాండే ప్రాంతానికి తూర్పు–ఈశాన్య దిశలో 24 కిలోమీటర్ల దూరంలో, రాజధాని



కారకాస్‌కు పశ్చిమాన 600 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్ర ఉన్నదని కొలంబియన్ జియోలాజికల్ సర్వే (ఎస్సీఎస్) తెలిపింది. భూ అంతర్భాగంలో 7.8 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించాయని వెల్లడించింది. భూకంప తీవ్రతతో భయాందోళనలకు గురైన ప్రజలు ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ భూకంపం కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం వివరాలు తెలియాల్సి ఉంది.నిజులాలోని ప్రధాన నగరాలైన కారకాస్, మారాకైబోతోపాటు పొరుగున ఉన్న కొలంబియా, కరీబియన్ నెదర్లాండ్స్, కరసౌ, అరుబాలతోపాటు మొత్తం ఆరు దేశాల్లో భూ ప్రకంపనలు సంభవించాయి. ముఖ్యంగా వెనిజులా, కొలంబియాలో భూకంప తీవ్రత ఎక్కువగా కనిపించింది. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## ఐరాసలో నాకు అవమానం జరిగింది..

(మొదటి తరువాయి)

స్పందించారు. ఐరాసలో జరిగిన వరుస సాంకేతిక ప్రమాదాలు ఉద్దేశపూర్వక విధ్వంసక చర్యలని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయా ఘటనలపై సీక్రెట్ సర్వీస్ దర్యాప్తు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ట్రూత్‌లో ట్రంప్ పోస్టు పెట్టారు. ఐరాసలో తనకు అవమానం జరిగిందని పేర్కొన్నారు. ఒక్కసారి కాదు, రెండు సార్లు కాదు.. ఏకంగా మూడు సార్లు దురదృష్టకర ఘటనలు జరిగినట్లు చెప్పారు. ఐరాసలో ప్రసంగించేందుకు వెళ్తుంటే ఎస్కలేటర్ ఆగిపోయిందన్నారు. ఆ తర్వాత టెలిప్రాంప్టర్ పని చేయలేదని అసహనం వ్యక్తం చేశారు. దాదాపు 15 నిమిషాల తర్వాత అది పనిచేయడం ప్రారంభమైనట్లు చెప్పారు. ఈ మూడు ఘటనలు దురుద్దేశపూర్వకంగానే కనిపిస్తున్నాయన్నారు. ఆయా ఘటనలపై విచారణకు ఆదేశించినట్లు ట్రంప్ తెలిపారు. అయితే, అదే సమయంలో తన ప్రసంగానికి మాత్రం అద్భుతమైన రివ్యూలు వచ్చినట్లు ట్రంప్ వివరించారు.

## గ్రూప్-1 విజేతలకు 27న నియామకపత్రాలు

(మొదటి తరువాయి)

ంపటిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ఒక్కొక్క అభ్యర్థికి చెందిన ఇద్దరు కుటుంబ సభ్యులను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, రెవిన్యూ, హోం, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హోం, జిఏడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు- పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్ లో ఉంటారు కాబట్టి, వీరికి హార్థిక ఉత్తేజకరమైన వాతావరణంలో నియామక పత్రాలు అందచేయాలని, ప్రభుత్వ సర్వీస్ పట్ల వారికి ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు- చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. ఈ -టె-లి కాన్ఫరెన్స్ లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సబ్యసాచి ఘోష్, వికాస్ రాజ్, హోం శాఖ
ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, డీజీపీ జితేందర్, ముఖ్య కార్యదర్శులు బెనహర్ మహేష్ దత్ ఎక్కా, సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు లోకేష్ కుమార్, టీ-కే శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

## వందే భారత్ రైళ్లు వచ్చేస్తున్నాయ్..!

(మొదటి తరువాయి)

ఒకేసారి రెండు స్లీపర్ రైళ్లను ప్రారంభించాలని భావిస్తున్నామన్నారు. అవి రోజువారీ సేవల కోసం ఉద్దేశించినవని.. రెండు రేక్‌లు సిద్ధంగా ఉండాలన్నారు. రెండో రైలు అక్టోబర్ 15 నాటికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అత్యాధునిక సదుపాయాలు, మెరుగైన భద్రత, ప్రయాణికులకు అనుకూలమైన సౌకర్యాలతో వందే భారత్ స్లీపర్ వెర్షన్‌ను రైల్వేశాఖ తీసుకువస్తున్నది. తొలి రైలు ఢిల్లీ-పాట్నా మధ్య రాకపోకలు సాగించనున్నది. ప్రస్తుతం రెండు ప్రాంతాల మధ్య ప్రయాణానికి 12నుంచి17 గంటల పడుతుందని.. స్లీపర్ వెర్షన్ అందుబాటులోకి వస్తే 11 గంటలకు తగ్గుతుందని భావిస్తున్నారు. ప్రోటోటైప్ వందే భారత్ స్లీపర్ రైలు 800 నుంచి 1200 కిలోమీటర్ల సుదూర ప్రాంతాలకు రాత్రిపూట ప్రయాణాల కోసం రైల్వేశాఖ తీర్చిదిద్దింది. ఇందులో 16 నుంచి 20 కోచ్‌లు ఉండనున్నాయి. ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీతో పాటు రెండు జనరల్ ఫస్ట్ ఏసీ, సెకండ్, థర్డ్ కాకుండా, రెండు సీటింగ్ కం లగేజీ కోచ్‌లు సైతం ఉంటాయి. రైలులో దాదాపు 820 నుంచి 1200 మంది వరకు ప్రయాణం చేయొచ్చు. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో దూసుకెళు ంది. భద్రతతో పాటు, స్లీపర్ వెర్షన్‌లో యూఎస్‌బీ ఛార్జింగ్‌తో కూడిన ఇంటిగ్రేటెడ్ రీడింగ్ లైట్లు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్, విజువల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, మాడ్యులర్ ప్యాంట్రీలు, దివ్యాంగ ప్రయాణికుల కోసం ప్రత్యేక బెర్తులు, టాయిలెట్స్ తదితర ప్రపంచస్థాయి సౌకర్యాలు ఉండనున్నాయి. మొదటి ఏసీ కోచ్‌లో వేడినీటితో కూడిన షవర్లు సైతం ఉంటాయి. సుదీర్ఘ ప్రయాణాల్లో ప్రయాణీకుల సౌకర్యాన్ని మెరుగుపరుచనున్నాయి. మధ్యతరగతి కోసం ఉద్దేశించిన రైలని.. ఛార్జీలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌తో సమానంగా ఉంటాయని గతంలో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వందే భారత్ స్లీపర్ రైళ్లు సౌకర్యవంతమైన, సరసమైన ప్రయాణ అనుభవాన్ని అందించడమే రైల్వేశాఖ లక్ష్యంగా పెట్టుకుందని ఆయన వివరించారు. అయితే, వందే భారత్ స్లీపర్ రైలును దేశవ్యాప్తంగా వివిధ నగరాల మధ్య నడిపేందుకు రైల్వేలు ప్రయత్నాలు చేస్తున్నాయి. న్యూఢిల్లీ-సికింద్రాబాద్, న్యూఢిల్లీ-హౌరా, ఢిల్లీ-పుణే, ముంబయి-ఢిల్లీ నగరాలను కలుపుతూ రైలు నడుపనున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా పట్నా-ఢిల్లీ మధ్య స్లీపర్ రైలును ప్రారంభించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేసింది.

## సచివాలయంలో ఘనంగా బతుకమ్మ

(మొదటి తరువాయి)

ఉద్యోగుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి, సంఘం సభ్యులు శైలజ, మంగ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

### తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలకు సుప్రీంకోర్టు హెచ్చరిక..!

(మొదటి తరువాయి)

కుమారుడు ముంబై హైకోర్టుకు వెళ్లాడు. హైకోర్టు కింది కోర్టు.. ఆ కుమారుడికి సపోర్టు చేస్తూ తీర్పు ఇచ్చింది. ఆ కొడుకు కూడా ఒక సీనియర్ సిటిజన్. అతడిని ఇంటి నుంచి వెళ్లగొట్టేలా ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేసింది. దీంతో ఆ వృద్ధ జంట సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈకేసును విచారించిన కోర్టు జన్మనిచ్చిన తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ బాధ్యత వారి కుమారులు, కుమార్తెలదేనని స్పష్టం చేసింది. ట్రైబ్యునల్ కోర్టు తీర్పును సమర్థించింది.

## స్థానిక ఎన్నికలపై బీఆర్ఎస్ అప్రమత్తం

(మొదటి తరువాయి)

సమావేశాలు ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను ఆదేశించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. అందరితో మమేకమై ఉండే గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని.. ప్రజలు భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ వైపు ఎదురు చూస్తున్నారన్నారు. హామీలు అమలు చేయకపోవడం, ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పల్లె ప్రగతి పేరిట గ్రామీణ ప్రాంతాల్లో భారత రాష్ట్ర సమితి హయాంలో చేసిన కార్యక్రమాలు, వాటి ఫలితాలు.. ఇప్పుడు పల్లెల్లో పరిస్థితిని కూడా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వివరించారు. బతుకమ్మ పండుగకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన ఏర్పాట్లు- చేయలేదని, తెలంగాణ సంస్కృతి పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. స్థానికంగా భారత రాష్ట్ర సమితి నేతల ద్వారా బతుకమ్మ కోసం ఏర్పాట్లు- చేసేలా చూడాలని సూచించారు. అదే సందర్భంలో ప్రజలతో నిత్యం సంబంధాలు నెరుపుతూ ముందుడాలని అన్నారు.

# నేటి నుంచి మద్యం టెండర్లు

(మొదటి తరువాయి)

**షెడ్యూల్, కాలపరిమితి:**
ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం, దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం, అక్టోబర్ 23వ తేదీన లాటరీ పద్ధతి ద్వారా ఈ దుకాణాలను కేటాయించనున్నారు. ఎక్సైజ్ శాఖ జారీ చేయబోయే ఈ కొత్త లైసెన్సుల కాలపరిమితి రెండేళ్లు. ఈ లైసెన్సులు 2025 డిసెంబర్ 1వ తేదీ నుంచి 2027 నవంబర్ 30వ తేదీ వరకు అమల్లో ఉంటాయి.

**దరఖాస్తు రుసుం, అనర్హతలు:**
కొత్త మద్యం దుకాణాల లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం రూ. 3 లక్షల దరఖాస్తు రుసుమును నిర్ణయించింది. ఇది తిరిగి చెల్లించబడని (నాన్-రిఫండబుల్) రుసుము. దరఖాస్తుదారుల అర్హతల విషయంలోనూ ప్రభుత్వం కఠినంగా ఉంది. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్షకు గురైన వారు, లేదా ప్రభుత్వానికి బకాయిలు పడి, వాటిని సక్రమంగా చెల్లించని వారు ఈ దుకాణాలను పొందేందుకు అనర్హులుగా పరిగణించబడతారు. అటువంటి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవద్దని అధికారులు స్పష్టం చేశారు.

**రిజర్వేషన్లు, కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి:**
ఈసారి మద్యం దుకాణాల కేటాయింపుల్లో సామాజిక న్యాయాన్ని పాటిస్తూ ప్రభుత్వం రిజర్వేషన్లను కల్పించింది. గౌడ సామాజిక వర్గం వారికి మొత్తం దుకాణాల్లో 15 శాతం రిజర్వేషన్ కేటాయించగా, షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వారికి 10 శాతం, షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) వారికి 5 శాతం రిజర్వేషన్లను కల్పించనున్నారు.
అయితే, రిజర్వేషన్ల కింద దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు అధికారులు ఒక ముఖ్యమైన నిబంధన విధించారు. రిజర్వేషన్ కేటగిరీల (గౌడ, ఎస్సీ, ఎస్టీ) కింద దరఖాస్తు చేసేవారు తప్పనిసరిగా తమ కుల ధ్రువీకరణ పత్రాన్ని దరఖాస్తుతో పాటు జతచేయాల్సి ఉంటుంది. కుల ధ్రువీకరణ పత్రం లేకుండా సమర్పించిన రిజర్వేషన్ దరఖాస్తులు పరిగణించబడవు. ఈ పత్రం తప్పనిసరి నిబంధన రిజర్వేషన్ల లబ్ధి సరైన వ్యక్తులకు అందేలా చూసేందుకు ఉద్దేశించినట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జరగనున్న ఈ ప్రక్రియ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపనుండగా, లైసెన్స్ ఆశావహులు ఈ మార్గదర్శకాలను, షెడ్యూల్‌ను నిశితంగా గమనించి, గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

(మొదటి తరువాయి)

రహదారులకు నిర్మాణం చేపట్టాం అని పేర్కొన్నారు. రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు చేశామని, రూ.30 వేల కోట్లకు పైగా నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధిగా.. తెలంగాణ రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని, ప్రజలకు మేలు జరగాలని కోరుకునే వ్యక్తుల్లో ముందువరసలో నేనుంటాను.. మా మంత్రిత్వ శాఖలో.. తెలంగాణ ప్రాజెక్టులకోసం స్పెషల్ సెల్ ఏర్పాటు చేసుకుని.. అన్నిరకాల అభివృద్ధి పనులను మానిటర్ చేస్తున్నాను.. మా పార్టీ తెలంగాణ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తుంది.. రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో విషయంలో.. అందరికంటే ముందే మేం ప్రొయాక్టివ్ గా వ్యవహరించామని తెలిపారు. ట్రిపుల్ ఆర్ కు ముందుగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.. మెట్రో విషయంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి.. ఆర్థిక సంస్థలు రుణాలు ఇస్తున్నప్పుడు.. చాలా విషయాలపై స్పష్టత కావాలని అడుగుతారు.. మెట్రో విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసినపుడు.. వారు చాలా స్పష్టంగా చెప్పారు.. ఇప్పుడు మెట్రో రైల్ నిర్వహిస్తున్న ఎల్ అండ్ టి కొత్తగా నిర్మాణం చేపట్టనున్న కంపెనీ మధ్య ఏమైనా ఒప్పందం జరిగిందా అని ప్రశ్నించారు.. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది.. ఇది రాష్ట్ర ప్రభుత్వంలోని అంశం. అది రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం. దీన్ని వారే తేల్చుకోవాలి.. మెట్రో అంశానికి అన్నిరకాలుగా మా సహకారం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం పై సీబీఐ ప్రతిపాదనలు అందాయని పరిశీలనలో ఉందని తెలిపారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బీజేపీ ఫోబియా పట్టుకుంది... రెండు పార్టీలు అర్థం పర్థం లేకుండా, ఆధారాల్లేకుండా.. మాట్లాడుతున్నారు. మీరు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. మేం ఇండిపెండెంట్ గా ముందుకెళ్తాం.. ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా.. బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చే దిశగా పనిచేస్తున్నాం.. బీసీ రిజర్వేషన్ పెరగాలని అసెంబ్లీలో మద్దతిచ్చాం.. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశం కాదు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా.. 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఇదే సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీపై ప్రతి ఒక్కరూ ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల నేతలు విచిత్రమైన మానసిక వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. వాళ్లకు బిజెపి ఫోబియా పట్టుకుందన్నారు. చిల్లర మాటలు, అవగాహన లేకుండా, ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. బిజెపికి తెలంగాణలో ఎవరితో కలవాల్సిన అవసరం లేదన్నారు. కెసిఆర్, కేటీఆర్, బిఆర్ఎస్, కాంగ్రెస్‌లతో బిజెపి ఎప్పుడు కలవదని స్పష్టం చేశారు. కలిసి కాపురాలు చేసింది మీరు.. ఎన్నికల్లో పొత్తులు పెట్టుకుంది మీరు.. మంత్రి పదవులు పంచుకుంది మీరు.. బిజెపికి ఎటువంటి అవసరం లేదని ఫైర్ అయ్యారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా స్వతంత్రంగా పోటీ- చేస్తాం.. టిఆర్ఎస్, కాంగ్రెస్లకు ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వచ్చేందుకే మా ప్రయత్నం చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు.
ముఖ్యమంత్రి వ్యవహారశైలి సమంజసంగా లేదు. జెన్ జీ విషయంలో కేటీఆర్ వ్యాఖ్యలు దేశద్రోహ వ్యాఖ్యలు.. నేపాల్ లో జరిగినట్లుగా.. పీఎం ఇంటిపైనా, మంత్రుల ఇంటిపైనా.. న్యాయస్థానాలపైనా దాడులు జరిగినట్లుగా.. ఇక్కడ జరగాలని కేటీఆర్ భావిస్తున్నారా? బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఇక్కడ అమలవుతోంది.. దేశంలో సమర్థవంతమైన నాయకత్వం ఉంది. అభివృద్ధి వేగవంతంగా సాగుతోంది. ప్రపంచ దేశాలతో పోలిస్తే.. మనం వేగంగా పురోగతి సాధిస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో.. కొందరు దివాళాకోరు మాటలు మాట్లాడం సరికాదు. ప్రజలు ఇలాంటి వ్యాఖ్యలను ఖండించాలని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# కాంగ్రెస్ పాలనలో ప్రజలపై పన్నుల భారం

(మొదటి తరువాయి)

నిర్మాణాత్మక మార్పుగా పేర్కొన్నారు. ఇవి భారతదేశ వృద్ధి కథకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ సంస్కరణలు జీఎస్టీ నమోదును సులభతరం చేస్తాయని.. పన్ను వివాదాలను తగ్గిస్తాయన్నారు. ఎంఎస్ఎంఈలకు రిటర్న్లను వేగవంతం చేస్తాయని.. ప్రతి రంగానికి ప్రయోజనం చేకూరుస్తాయన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు దేశ ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తాయన్నారు. 2014కి ముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్, మిత్రపక్షాలు తమ ప్రభుత్వ వైఫల్యాలను దాచడానికి ప్రజలకు అబద్ధాలు చెబుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో పన్నుల ద్వారా భారీ దోపిడీ జరిగిందని.. దోచుకున్న డబ్బును మరింత దోచుకున్నారని.. దేశంలోని సామాన్య పౌరుడు పన్ను భారంతో ఇబ్బందిపడ్డాడని ప్రధాని పేర్కొన్నారు. తన ప్రభుత్వం పన్నులను గణనీయంగా తగ్గించిందని, ద్రవ్యోల్బణాన్ని అరికట్టిందని, ప్రజల ఆదాయంతో పాటు పొదుపును పెంచిందన్నారు. రూ.12లక్షల వరకు ఆదాయాన్ని పన్ను నుంచి మినహాయించడం ద్వారా కొత్త జీఎస్టీ సంస్కరణలను అమలు చేయడం ద్వారా పౌరులు ఈ ఏడాది రూ.2.5లక్షల కోట్లు ఆదా చేస్తారన్నారు. దేశం జీఎస్టీతో పొదు పండుగ జరుపుకుంటోందన్నారు. 2014కి ముందు అధిక పన్ను భారం వ్యాపార ఖర్చురులు, గృహ బడ్జెట్‌ను నిర్వహించడం కష్టతరం చేసిందని.. 2014కి ముందు రూ.1000 రేటు ఉన్న చొక్కాపై రూ.170 పన్ను విధించారన్నారు. 2017లో జీఎస్టీ అమలులోకి వచ్చాకి ఈ పన్ను రూ.50కి తగ్గిందన్నారు. సెప్టెంబర్ 22న అమలులోకి వచ్చిన సంస్కరణలతో అదే రూ.1000 విలువైన షర్ట్‌పై జీఎస్టీ రూ.35 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. 2014లో టూత్‌పేస్ట్, షాంపూ, హెయిర్ ఆయిల్, షేవింగ్ క్రీమ్ వంటి ముఖ్యమైన వస్తువులపై రూ.100 ఖర్చు చేస్తే రూ.31 పన్ను విధించారని, బిల్లు రూ.131 పెరిగిందని ఆరోపించారు. 2017లో జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత రూ.100 విలువైన వస్తువు ధర రూ.118కి తగ్గిందని, అంటే రూ.13 ఆదా అవుతుందని.. ఇటీవలి జీఎస్టీ సంస్కరణల తర్వాత ఈ ఖర్చు రూ.105కి తగ్గిందని, ఫలితంగా 2014 ముందు రేట్లతో పోలిస్తే ప్రజలకు మొత్తం రూ.26 ఆదా అవుతుందన్నారు. 2014లో నిత్యావసరాల కోసం ఏడాదికి రూ.లక్ష ఖర్చు చేసే కుటుంబం రూ.20వేల నుంచి రూ.25వేల వరకు పన్నులు చెల్లించాల్సి ఉంటుందని.. జీఎస్టీ సంస్కరణల తర్వాత రూ.5వేల నుంచి రూ.6వేలు మాత్రమే చెల్లిస్తుందన్నారు. 2014కి ముందు ట్రాక్టర్ కొనుగోలు చేసేందుకు రూ.70వేల కంటే ఎక్కువగా పన్ను చెల్లించేదని.. ఇప్పుడు అదే ట్రాక్టర్‌పై రూ.30వేల మాత్రమే ఖర్చు అవుతుందని.. రూ.40వేల కంటే ఎక్కువగానే ఆదా అవుతుందని ప్రధాని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన నాటి రోజుల పోలిస్తే ప్రస్తుతం స్కూటర్ల ధరలు రూ.8వేల నుంచి రూ.9వేలు తగ్గుతాయన్నారు. సంస్కరణల పేద, మధ్య తరగతుల వారందరికీ జీఎస్టీ సంస్కరణలతో ప్రయోజనం చేకూరుస్తాయని ప్రధాని వివరించారు.

## అల్పపీడన ప్రభావంతో మళ్లీ వర్షాలు

**రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు**

**హైదరాబాద్ వాతావరణకేంద్రం హెచ్చరిక**

**ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా వాన**

హైదరాబాద్,

తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని.. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్తరించిందని ఉందని పేర్కొంది. రాగల 24గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా వాయువ్య బంగాళాఖాతం వైపు కదిలే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు-మధ్య దానికి ఆనుకొని ఉన్న ఉత్తర బంగాళాఖాతం మీదుగా మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. 26వ తేదీ వరకు పశ్చిమ-మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. 27వ తేదీ నాటికి తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఏపీ, తెలంగాణ మీదుగా సముద్రమట్టానికి ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని పేర్కొంది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

## బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

(మొదటి తరువాయి)

జూబ్లీహిల్స్‌లో ఒక్క సామాజికవర్గానికే కాకుండా అందరికీ సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సర్వేలు చేస్తున్నామని.. సర్వేలో ఎవరూ ముందుంటే వారికే సీటు ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలిచే వారికి సీటు ఇస్తామని స్పష్టం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు. గురువారం ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు మహేష్ కుమార్ గౌడ్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చాలామంది రేసులో ఉన్నారని చెప్పుకొచ్చారు. సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్ , బొంతు రామ్మోహన్‌లతో సహ పలువురు జూబ్లీహిల్స్ టికెట్ అడుగుతున్నారని గుర్తుచేశారు. స్థానికులకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలనే డిమాండ్ ఉందని తెలిపారు. మంత్రుల కమిటీ, సర్వే ఫలితాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ కూడా కాంగ్రెస్ ఖాతాలోకే వస్తోందని చెప్పుకొచ్చారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తుచేశారు. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం చాలా బాగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ డీసీసీల అంశంపై సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఏఐసీసీ కొత్తగా ఎంపిక చేసిన 22 మంది అబ్జర్వర్లు హాజరవుతారని తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన 22 మంది అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## సంపాదకీయం

# పంచాయి(య)తీ



తగువు పెట్టి.. తమాషా చూడటమంటే ఇదే కాబోలు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి కేంద్రంలోని మోదీ సర్కారు, రాష్ట్ర అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని బుట్టలో పారేసింది. దానిపై ఏమీ తేల్చకుండా నానబెడుతూ ఉంది. ఇక్కడ రేవంత్ సర్కారేమో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతామంటూ చెబుతోంది. కేంద్ర ప్రభుత్వం దీనిపై ఎటూ తేల్చకపోవటంతో ఆర్డినెన్సు తీసుకొచ్చి గవర్నర్‌కు పంపితే ఆయన కూడా దానివైపు కన్నెత్తి చూడటం లేదు. ఇక రాష్ట్ర బీజేపీ నేతల వితండ వాదన జనాలకు పిచ్చెక్కిస్తోంది. బీసీ రిజర్వేషన్ల జాబితా నుంచి ముస్లింలను తొలగించాలంటూ ఒక అశాస్త్రీయమైన వాదనను వారు తెరపైకి తెచ్చి, రిజర్వేషన్లను అడ్డుకోవటం విచిత్రం. ఇదిలా ఉండగా బీసీ రిజర్వే షన్లపై కొందరు హైకోర్టు మెట్లెక్కటం, సంబంధిత పిటిషన్లను న్యాయస్థానం కొట్టేయటం తాజా పరిణామం. రాష్ట్రంలో పంచాయతీల్లోని పాలకవర్గాల పదవీకాలం పూర్తయి ఏడాదిర్నర కావస్తోంది. అంతకు ముందు సర్పంచులు, ఆ తర్వాత పంచాయతీ కార్యదర్శులు పల్లెల్లో పనుల కోసం తమ చేతి నుంచి డబ్బులు ఖర్చు పెట్టారు. ఆయా బిల్లులను ఆనాటి సర్కారు విడుదల చేయకపోవటంతో పలువురు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకోవటం బాధాకరం. ఇప్పుడు కూడా సర్పంచులతోపాటు కార్యదర్శులు తమ బిల్లుల కోసం సచివాలయం చుట్టూ చెప్పుల రిగేలా తిరుగుతుండటం శోచనీయం. గత బీఆర్‌ఎస్ హయాంలో నిధులుండీ విడుదల చేయని దుస్థితి. నేటి కాంగ్రెస్ జమానాలో ఖజానా నిండుకున్న పరిస్థితి. మొత్తం మీద సర్పంచులు, కార్యదర్శులు బలయ్యారు.మరోవైపు పాలకమండళ్లు లేకపోవటంతో ఏడాదిన్నర కాలంగా పంచాయతీల్లో పాలన కుంటుపడింది. మంచినీరు, పారిశుధ్యం, వీధిలైట్లు, రోడ్ల మరమ్మతుల కోసం ఎదురు చూస్తున్నాయి. పోనీ వాటిని రిపేరు చేద్దామా అంటే పాత బిల్లులే రాని స్థితి. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనే ఈనెల 30 నాటికి పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేసి తీరాలంటూ రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చింది. కానీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతే ఎన్నికలకు వెళతామంటూ రేవంత్ సర్కార్ తెగేసి చెబుతోంది. దీనికి కేంద్రం మోకాలడ్డుతుండటంతో ఎన్నికలు మరింత వెనక్కి పోవటం ఖాయంగా కనబడుతోంది. ఇక్కడే మోడీ సర్కారు అసలు స్వరూపాన్ని మనం బయటపెట్టాలి. ఆ పార్టీ అధికారంలో ఉన్న గుజరాత్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌ల్లో ముస్లింలకు రిజర్వేషన్లను అమలు చేస్తూ.. తెలంగాణలో మాత్రం వాటికి అడ్డుపడటం దాని రెండు నాల్కల ధోరణికి నిదర్శనం. ముస్లింలలో అత్తరు సాయిబులు, దూదేకుల వారు, రాళ్లు కొట్టుకుని బతికేవారు, ఫకీర్లలాంటి కూలీలు, పేదలకు రిజర్వేషన్లు కల్పించొద్దని చెప్పటం ఏ రకమైన న్యాయమో బీజేపీ నేతలే సెలవివ్వాలి. తమ నేత, ప్రధాని మోడీ స్వయంగా బీసీ అని చెప్పుకుంటున్న రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లాంటి వారు అదే బీసీల రిజర్వేషన్లను మతం పేరిట అడ్డుకోవటం దుర్మార్గంగాక మరేమిటి? రాష్ట్రంలో బీజేపీకి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలున్నారు. వీరికి రాష్ట్రంలోని బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే కేంద్రంపై ఒత్తిడి తేవటం ద్వారా రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ఆమోదింప జేయాలి. వారు ఆ పనికి పూనుకోకపోతే రాష్ట్రంలోని సామాజిక శక్తులు, అభ్యుదయ వాదులు బీజేపీ ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి తేవాలి. అప్పుడు కూడా పని కాకపోతే ఐక్య పోరాటాలు నిర్వహించాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా తన బాధ్యతగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు మరిన్ని ఆందోళనలు చేపట్టాలి. అప్పుడే రిజర్వేషన్ల సాధన సాధ్యమవుతుంది. ప్రతీ విషయంలోనూ మౌన ప్రేక్షకుడి పాత్ర పోషిస్తున్న ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్ కూడా రిజర్వేషన్ల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలి. అంతేతప్ప సమస్యలను సాకుగా చూపి 'స్థానిక సంస్థల ఎన్ని కలను బహిష్కరించండి ' అని పిలుపునివ్వటం తగదు. ప్రజా సమస్యలను.. సమస్యలుగానే చూడాలి. వాటి పరిష్కా రానికి ప్రధాన ప్రతిపక్షంగా అసెంబ్లీ లోపలా, బయటా పోరాడాలి. అంతే తప్ప తన రాజకీయ ప్రయోజనాల కోసం అసంబద్ధమైన పిలుపులిస్తే అది ఒక్కోసారి బూమరాంగ్ అవటం ఖాయం.

# కామరాజ్ విద్యావిధానం దేశానికే ఆదర్శం

**వచ్చే ఏడాది ' సీఎం బ్రేక్‌ఫాస్ట్'ను తెలంగాణలోనూ చేపడతాం**

**పేదలకు అండగా తమిళనాడు సీఎం : 'విద్యలో తమిళనాడు ముందంజ' కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి**




హైదరాబాద్ – ప్రజా స్వేచ్ఛ
తమిళనాడులో తీసుకువచ్చిన కామరాజ్ విద్యా విధానం దేశానికే ఆదర్శమనీ, ఈ విధానాన్ని దేశం అనుసరిస్తున్నదని తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. తమిళనాడులో కొనసాగిస్తున్న 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' కార్యక్రమం హృదయాన్ని తాకుతున్నదని తెలిపారు. తెలంగాణాలోనూ ఈ పథకాన్ని వచ్చే ఏడాది నుంచి ప్రారంభిస్తామని చెప్పారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పేదలకు అండగా ఉన్నారని అన్నారు. అన్నాదొరై, కరుణానిధి, కామరాజ్ వంటి గొప్ప యోధుల జన్మస్థలం తమిళనాడు అని కొనియాడారు. గురువారం చెన్నై జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'విద్యలో తమిళనాడు ముందంజ' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కరుణానిధి విజన్‌ను అమలు చేస్తున్న స్టాలిన్, ఉదయనిధిలను అభినందిస్తున్నానని చెప్పారు. ఇందిరాగాంధీ కామరాజ్ ప్లాన్‌ను తీసుకువచ్చారని గుర్తు చేశారు. నాన్ ముదలవన్ (స్కిల్ డెవలప్‌మెంట్) రూ.10 వేల ఉపకార వేతనం స్కీమ్‌లు ప్రభుత్వ కళాశాలలకు వెళ్లే బాలురు, బాలికల కోసం ఉండడం అదష్టమని అభిప్రాయపడ్డారు. ఎన్నో శతాబ్దాల నుంచి తమిళ, తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య సాంస్కృతిక చారిత్రకపరమైన బలమైన సంబంధం ఉందని వ్యాఖ్యానించారు. 1991 సరళీకరణ తర్వాత ఆర్థిక విధానాలతో తమిళనాడులో తయారీ రంగం అభివద్ధి చెందిందని చెప్పారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగాలు అభివద్ధి చెందాయని వివరించారు. సామాజిక న్యాయం అమలులో తమిళనాడు–తెలంగాణ మధ్య సారూప్యతలున్నాయని చెప్పారు. మేం కరుణానిధిని స్ఫూర్తిగా తీసుకున్నామన్నారు. తెలంగాణలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు 42 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం, మొత్తంగా 69 శాతం రిజర్వేషన్లు ఇవ్వబోతున్నామని ప్రకటించారు. భారతీయులంతా తమిళనాడు విద్యా విధానంతో స్ఫూర్తి పొందారని తెలిపారు. దేశంలో మొట్టమొదటగా మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించింది తమిళనాడు రాష్ట్రమేనని గుర్తు చేశారు. తమిళనాడు అమలు చేస్తున్న విద్యా విధానం తమకు ప్రేరణ


తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

కలిగించిందని చెప్పారు. దక్షిణాదికి చెందిన కేరళ, కర్నాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు తమిళనాడు విద్యా విధానం ఆదర్శంగా నిలిచిందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రిగా ఉన్నా విద్యా శాఖను తన వద్దే ఉంచుకున్నట్టు వివరించారు. తెలంగాణలో నైపుణ్యత పెంచడానికి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించినట్టు తెలిపారు. ప్రతియేటా తెలంగాణ నుంచి 1.10 లక్షల మంది ఇంజినీరింగ్ విద్యార్థులు కళాశాలల నుంచి బయటకు వస్తున్నారని వివరించారు. నైపుణ్యలేమితో ఉద్యోగాలు దక్కకపోతుండడంతో వారి స్కిల్స్ పెంచి ఉద్యోగాలు సాధించేందుకు వీలుగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీసుకొచ్చినట్టు చెప్పారు. పీపీపీ విధానంలో ఈ యూనివర్సిటీ ఏర్పాటు చేశామనీ, దానికి ఆనంద్ మహేంద్రను ఛైర్మెన్‌గా, కార్పొరేట్ సంస్థల అధిపతులను డైరెక్టర్లుగా నియమించామని తెలిపారు. అదేవిధంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించామనీ, ఇక్కడ అనేక మంది క్రికెట్, టెన్నిస్, ఇతర క్రీడాకారులు ఉన్నారని చెప్పారు. దేశంలో రూ. 140 కోట్ల మంది జనాభా ఉన్నా ఒలింపిక్స్‌లో మనకు ఒక్క గోల్డ్ మెడల్ రాలేదని గుర్తు చేశారు. నాలుగు నుంచి ఐదు కోట్ల జనాభా లేని దక్షిణ కొరియాకు 32 గోల్డ్ మెడల్స్ వచ్చాయని చెప్పారు. 30 ఎకరాలు ఉన్న దక్షిణ కొరియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వాళ్లకే 16 గోల్డ్ మెడల్స్ దక్కాయన్నారు. ఒక క్రీడాకారిణికే మూడు అర్చరీ గోల్డ్ మెడల్స్ వచ్చాయనీ, మరి మన విజయ గాథ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. 75 ఏండ్ల స్వాతంత్ర్య భారతంలో మనం ఎక్కడ ఉన్నామనీ, ఒక్క గోల్డ్ మెడల్ సాధించలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. 56 అంగుళాల ఛాతీతో ఏం ప్రయోజనమన్నారు. అందుకే మేం యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించాననీ, అందులో సంజరు గోయెంకా, అభినవ్ బింద్రా, కపిల్‌దేవ్, ఉపాసన కొణిదెల వంటి క్రీడాకారులు, కార్పొరేట్ వాళ్లను తీసుకున్నామన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీతో పాటు స్పోర్ట్స్ అకాడమీని సైతం ఏర్పాటు చేస్తున్నామన్నారు. తమిళనాడు–తెలంగాణ మధ్య సాంస్కృతిక స్నేహ సంబంధాలు కొనసాగాలని కోరుకుంటున్నానని అన్నారు. తమిళ విద్యార్థులు, కోచ్‌లకు స్పోర్ట్స్ యూనివర్సిటీలో అవకాశాలు కల్పిస్తామన్నారు. ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్స్ సాధించే బాధ్యత తెలంగాణ–తమిళనాడు తీసుకుంటాయనీ, మోడీ, అమిత్‌షాతో అది సాధ్యం కాదన్నారు. గతంలో మైనారిటీలకు వేర్వేరు పాఠశాలలు ఉండేవనీ, మేము, వారు వేర్వేరని అనుకోవడం లేదని అన్నారు.

## ఆన్‌లైన్ ద్వారా ఫోన్ ఛార్జర్లు కొనుగోలు చేసిన పహల్గాం ఉగ్రవాదులు..

### ముష్కరులకు సహకరించిన వ్యక్తి అరెస్ట్



**న్యూఢిల్లీ – ప్రజా స్వేచ్ఛ**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పహల్గాం ఉగ్రదాడి ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ దర్యాప్తులో భాగంగా తాజాగా కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులు తమకు అవసరమైన పరికరాలను ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా కొనుగోలు చేసినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఉగ్రవాదులకు సాయం చేసిన ఒక ఓవర్ గ్రౌండ్ వర్కర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడు, జమ్ము కశ్మీర్‌లోని కుల్గాం జిల్లాకు చెందిన మహ్మద్ యూసఫ్ కటారి (26)గా గుర్తించారు. అతడిని విచారించగా కీలక విషయం వెల్లడైంది.ఈ ఏడాది ఏప్రిల్ 22న మధ్యాహ్నం సమయంలో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఉగ్రదాడికి పాల్పడిన ముగ్గురు టెర్రరిస్టులను ఈ ఏడాది జులై 29న 'ఆపరేషన్ మహాదేవ్' లో భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఆ ఆపరేషన్ సమయంలో ఎన్‌కౌంటర్ స్థలం నుంచి మూడు మొబైల్ ఛార్జర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత దర్యాప్తులో జరిగిన టెక్నికల్ వెరిఫికేషన్‌లో వీటిల్లో ఒక ఛార్జర్ ఓ ఫోన్‌తో పాటు వచ్చినట్లు గుర్తించారు. ఉగ్రవాదులు తమ హ్యాండ్లర్లతో, కింది స్థాయి కార్యకర్తలతో మాట్లాడేందుకు మొబైల్ ఫోన్ ఛార్జర్లను ఓ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో కొనుగోలు చేసినట్లు గుర్తించారు. విచారణ సందర్భంగా ఆ ఛార్జర్‌ను ఉగ్రవాదులకు తానే అందజేసినట్లు కటారి అంగీకరించినట్లు సంబంధిత అధికారులు తాజాగా వెల్లడించారు.

## రాష్ట్రాలకు ఎలక్షన్ ఇంఛార్జీలను ప్రకటించిన బీజేపీ



**న్యూఢిల్లీ – ప్రజా స్వేచ్ఛ**
బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీజేపీ పార్టీ ఆ రాష్ట్రాలకు సీనియర్ నేతలను ఎలక్షన్ ఇంఛార్జీలుగా ప్రకటించింది. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ రాష్ట్రానికి ఇంఛార్జీగా వ్యవహరించనున్నారు. ఆ పార్టీకి చెందిన ముఖ్య నేతలు జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్, యూపీ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్య కూడా కో ఇంఛార్జీలుగా చేయనున్నారు.పర్యావరణశాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌ను పశ్చిమ బెంగాల్‌కు ఇంఛార్జీ మంత్రిగా ప్రకటించారు. పార్టీ వ్యూహాలను ఆయన రచిస్తారు. ఆయనకు తోడుగా త్రిపుర మాజీ సీఎం బిప్లబ్ కుమార్ దేబ్ కో ఇంఛార్జీగా ఉంటారు. ఢిల్లీకి చెందిన బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు బైజయంత్ పాండాకు తమిళనాడు బాధ్యతలను అప్పగించారు. సివిల్ ఏవియేషన్ శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహుల్ కూడా ఆయనకు తోడుగా పనిచేస్తారు.బీహార్‌లో ఎన్డీఏ కూటమి రూపంలో బీజేపీ పోరు సాగించనున్నది. జేడీయూ నేత నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్డీఏ ఎన్నికల్లో పోటీ చేయనున్నది. బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లోనూ పట్టు కోసం బీజేపీ ప్రయత్నిస్తున్నది.

# కిషన్‌రెడ్డి తల్చుకుంటే..
# బీసీ రిజర్వేషన్లకు ఒక్కరోజులో ఆమోదం

## కానీ ఆయనకు తెలంగాణపై ప్రేమ లేదు

**రాజకీయ దురుద్దేశంతోనే కేంద్రంలో తాత్సారం**
**-కాళేశ్వరం పై 48 గంటల్లో చర్యలన్న కిషన్‌రెడ్డి ఎక్కడ?**
**-కేటీఆర్‌కు జైలు ఖాయం.. అవినీతిపై ఆధారాలన్నీ ఉన్నాయి**
**-కవితది రాజకీయ ఆత్మహత్య..కేసీఆర్ డ్రామాలో బలిపశువు**
**-గెలుపు గుర్రానికే జూబ్లీహిల్స్ టికెట్:మహేశ్‌గౌడ్**



న్యూఢిల్లీ,- ప్రజా స్వేచ్ఛ
బీసీ బిల్లులపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని, రాజకీయ దురుద్దేశంతోనే కేంద్రంలో తాత్సారం చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తలుచుకుంటే ఒక్కరోజులోనే కేంద్రంలో బీసీ బిల్లులకు ఆమోదం లభిస్తుందని.. కానీ కిషన్‌రెడ్డికి తెలంగాణ ప్రజలన్నా, బీసీలన్నా నచ్చరని ఆరోపించారు. రాష్ట్రంలో 42శాతం బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతామన్నారు. గురువారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మహేశ్‌గౌడ్ మీడియాతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. "కాళేశ్వరం అవినీతిని వెలికితీయడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని.. కేంద్రానికి అప్పగిస్తే 48గంటల్లో చర్యలు తీసుకుంటామని, తామెంటో చూపిస్తామని కిషన్‌రెడ్డి బీరాలు పలికారు. ఆయన విజ్ఞప్తి మేరకే సీబీఐకి అప్పగించాం. ఏమైంది? కిషన్‌రెడ్డి ఎక్కడ? చర్యలు తీసుకోవడానికి కేంద్రం ఎందుకు తాత్సారం చేస్తోంది?" అని ప్రశ్నించారు. ఇక ఫార్ములా-ఈ రేసు అవినీతికి సంబంధించిన అన్ని ఆధారాలు ఉన్నాయని, కేటీఆర్ జైలుకెళ్లడం ఖాయమని మహేశ్‌గౌడ్ చెప్పారు. కవితది రాజకీయ ఆత్మహత్య అని, కేసీఆర్ డ్రామాలో ఆమె బలిపశువని వ్యాఖ్యానించారు. గత ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి, తాను జాగ్రత్తపడటం వల్లే ఈసారి అధికారంలోకి వచ్చామన్నారు. బీఆర్ఎస్ తీరుతో తెలంగాణ ఆర్థికంగా చితికిపోయిందని, ఆ బరువు మోయలేక ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు బీపీ, షుగర్ వచ్చాయని వ్యాఖ్యానించారు.

**గెలుపు గుర్రానికే జూబ్లీహిల్స్ సీటు**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు గుర్రానికే సీటు ఇస్తామని మహేశ్‌గౌడ్ తెలిపారు. ఆ నియోజకవర్గానికి చెందిన నవీన్ యాదవ్, సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, బొంతు రామ్మోహన్, అంజన్‌కుమార్ యాదవ్‌తోపాటు మరో ఇద్దరు పోటీపడుతున్నారని చెప్పారు. ముగ్గురు మంత్రుల కమిటీ జూబ్లీహిల్స్‌లో సర్వే చేస్తోందని, ఆ కమిటీ నివేదిక ఆధారంగా అభ్యర్థి ఎంపిక ఉంటుందని తెలిపారు. రాజగోపాల్‌రెడ్డి అంశాన్ని అధిష్ఠానం పరిశీలిస్తోందని, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అంశం ప్రభుత్వ గౌరవానికి సంబంధించిన అంశమని చెప్పారు. ప్రొటోకాల్ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని.. డీపీఆర్వోతోపాటు కలెక్టర్‌పైనా చర్యలు తీసుకోవాలని సీఎంను కోరానని వెల్లడించారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్
నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## హెచ్ సి యు లో బతుకమ్మ సంబరాలు

శేరి లింగంపల్లి - ప్రజా స్వేచ్ఛ
బతుకమ్మ స్వచ్ఛమైన ప్రకృతి ఆరాధన ఉత్సవమని తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు పేర్కొన్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయంలోని తెలుగు శాఖ ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు మాట్లాడుతూ... సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా బతుకమ్మ ఉత్సవం వెల్లి విరిసిందని అన్నారు. స్త్రీల ఆత్మగౌరవానికి దృష్టాంతంగా బతుకమ్మ నిలుస్తుందని అన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో తన అస్తిత్వాన్ని మర్చిపోకుండా ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ పండుగను నిర్వహిస్తున్నారని అన్నారు. దేవతలను మనం పూలతో పూజిస్తాం కానీ పూలనే దేవతలుగా తభావించి నిర్వహించే గొప్ప ఉత్సవం బతుకమ్మ.



బతుకమ్మ అడవి పూల పండుగ. అడవి పూలలో ఉన్న ఔషధ గుణాలన్నీ స్త్రీల మానసిక వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడతాయని అన్నారు. ఇటువంటి పండుగలు విద్యాలయాల్లో పాఠ్యాంశాలతో పాటుగా సహ పాఠ్యాంశాల ప్రాముఖ్యతను నిర్వహిస్తుందని అన్నారు. విద్యార్థుల్లో సాంస్కృతిక వ్యక్తిత్వ మానసిక పునర్నిర్మాణానికి అనువైన ప్రేరణ లభిస్తుందని అన్నారు. పల్లె సీమల ప్రతిబింబానికి గ్రామీణ ప్రజల ముగ్ధ మనోహర సహజ సంస్కృతికి బతుకమ్మ ఆలవాలమైందని అన్నారు. బతుకమ్మ పాటల్లో గల చారిత్రక సామాజిక సాంస్కృతిక నేపథ్యంలో గల వీర శౌర్య గాథలు స్త్రీలలో పున:శక్తిని సాధిస్తుందని అన్నారు. వారిలో నవ చైతన్యాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన రాసిన మానవీయ శాస్త్రాల భాషా సమ్మేళనానికి సంబంధించిన బతుకమ్మ పాటను పాడి విద్యార్థులందరికీ ఆట పాటలో భాగస్వామ్యం అయ్యారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య గోనానాయక్, ఆచార్య పమ్మి పవన్ కుమార్, ఆచార్య డి. విజయలక్ష్మి, ఆచార్య పీ. వారిజారాణి, ఆచార్య త్రివేణి వంగరి, ఆచార్య బి. తిరుపతి, డాక్టర్ బి. భుజంగ రెడ్డి. డాక్టర్ విజయకుమార్, డాక్టర్ బాశెట్టి లత, డాక్టర్ డి. విజయకుమారి, డాక్టర్ దార్ల మంజుశ్రీ, డాక్టర్ శైలజ, విభాగాల అధ్యాపకులు పాల్గొన్నార. పరిశోధకులు,

## తెలంగాణ నూతన మద్యం విధానం (2025 -27)

**-జిల్లాలో 49 మద్యం షాపులకు**
**రిజర్వేషన్ క్రమంలో లాటరీ డ్రా**

- ప్రజా స్వేచ్ఛ మెదక్ జిల్లా ప్రతినిధి
తెలంగాణ రాష్ట్ర నూతన మద్యం విధానం (2025 - 27)లో భాగంగా, జిల్లాలోని 49 మద్యం దుకాణాల నిర్వహణకు ఎస్సీ, ఎస్టీ మరియు బీసీ గౌడ కులాల రిజర్వేషన్ ఎంపిక కోసం గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లాటరీ డ్రా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్ ఆధ్వర్యంలో, మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వీడియోగ్రఫీ నడుమ జరిగింది. ఇందులో జిల్లా ఎస్సీ అభివృద్ధి



శాఖ, ఎస్టీ అభివృద్ధి శాఖ, బీసీ అభివృద్ధి శాఖల అధికారుల సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.మొత్తం 49 మద్యం షాపులలో: బీసీ గౌడ కులానికి 9 షాపులు ఎస్సీ కులానికి 6 షాపులు ఎస్టీ కులానికి - 1 షాపు లాటరీ ద్వారా కేటాయించబడ్డాయి. ఈ షాపుల జాబితాను రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ కు ఆమోదార్థం పంపించనున్నట్లు అధికారులు తెలిపారు. సంబంధిత గెజిట్‌ను రేపు విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు.మిగతా 33 మద్యం షాపులను ఓపెన్ క్యాటగిరీలో ఉంచినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి, బీసీ అభివృద్ధి అధికారి జగదీష్, ఎస్టీ అభివృద్ధి అధికారి నీలిమతో పాటు ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కాత్యాయని రూపంలో అమ్మవారు

ప్రజా స్వేచ్ఛ ఘట్కేసర్ ప్రతినిధి
మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ ఆదర్శ్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారి దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా నాలుగో రోజు కాత్యాయని రూపంలో పూజలందుకున్న దుర్గామాత అమ్మవారు నాలుగవ రోజు కాత్యాయని మాతగా అలంకరించిన దుర్గామాత మాలాధారణ స్వాములు భక్తులు అమ్మవారికి బెల్లం అన్నం ముద్దపప్పు అన్నం నైవేద్యాన్ని సమర్పించి ఎంతో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నవరాత్రుల పూజలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగ నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ అధ్యక్షులు శివ చౌదరి కమిటీ సభ్యులు వరికుప్పల బాబురావు బోధన్ సురేషు నాగరాజ్ గౌడ్ శివకుమార్ నాయక్ శ్రీను యాదవ్ ఆర్య రాజు శ్రీధర్ రెడ్డి హెండిగా మధు యాది ముదిరాజ్ సతీష్ మధు



జలంధర్ సతీష్ కిరణ్ రెడ్డి దుర్గా పటేల్ సాయి చందు నవీన్ అమీర్ వినయ్ శివ గౌడ్ శ్రావణ్ పయ్యావుల సతీష్ తిరుమలేష్ బిస్లరీ ప్రసాద్ రఘు రాహుల్ రమ్మీ సాంబ సోను విజయ్ వర్మ వంశీ లతోపాటు భక్తులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్‌లో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక చర్యలు

**8 కేజీలకు పైగా గంజాయి నిర్వీర్యం**



ప్రజా స్వేచ్ఛ మెదక్ జిల్లా ప్రతినిధి
మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాల నిర్మూలనపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాన్ని అరికట్టేందుకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో, ఇటీవల స్వాధీనం చేసుకున్న ఐదు కేసుల్లో ఉన్న 8 కిలోలు 150 గ్రాముల గంజాయిని, గురువారం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వీర్యం చేశారు. మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం నిరంతరంగా దాడులు నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. యువతలో అవగాహన పెంపొందించాలన్న లక్ష్యంతో మత్తు పదార్థాల వినియోగం వల్ల యువతపై కలిగే దుష్పరిణామాలను తగ్గించేందుకు పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై మరింత శ్రద్ధ చూపించి, చెడు వ్యసనాల నుంచి రక్షించాలన్నారు. అక్రమ రవాణాపై సమాచారం ఇవ్వండి ఎవరైనా గంజాయి, డ్రగ్స్ లేదా ఇతర మత్తు పదార్థాలను అక్రమంగా సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం లభించిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 100 కి సమాచారం ఇవ్వాలని జిల్లా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నూతన వధూవరులకు శు భాకాంక్షలు తెలిపిన

**డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఏఐపిసి నేషనల్ హెడ్ ( హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్)**



ప్రజా స్వేచ్ఛ
వనపర్తి జిల్లా ప్రతినిధి.
వనపర్తి పట్టణానికి చెందిన మునీర్ కుమార్తె వివాహానికి హాజరు కాలేకపోవడంతో నేడు వారి ఇంటికి వెళ్లి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు,ఏఐపిసి నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి.కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అనీష్, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల్ కిసాన్ సెల్ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి,వనపర్తి మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, పెబ్బేర్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షుడు అనిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంట్ల రవి, పాష,ఇమ్రాన్ పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన

**సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రివర్యులు**



ప్రజా స్వేచ్ఛ వనపర్తి జిల్లా ప్రతినిధి.
శ్రీనివాసపూర్ బిజీనా గడ్డ తండా కి చెందిన అనిత & బాబు నాయక్ వివాహానికి హాజరైన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.
వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామానికి చెందిన గొడుగు మహేష్ & మానస ల వివాహానికి హాజరైన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.
మాజీ మంత్రి గారి వెంట మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం, శ్రీనివాస్ పూర్ నరసింహ, చిట్యాల రాము,బాలకృష్ణ, బాబు నాయక్, సీనియర్ నాయకులు శ్రీను,మనీష్,సింగిల్ విండో డైరెక్టర్ చిన్నా రెడ్డి,గ్రామాధ్యక్షులు వెంకట్ సాగర్,మహేష్ గౌడ్,యుగేంధర్ సాగర్,సురేష్ సాగర్,యటగిరి వెంకటేష్,రాఘవేందర్, గొడుగు రవి పాల్గొన్నారు.

## తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటం బహుకరణ

**-యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మైసొల్ల ప్రవీణ్ కుమార్**



**వలిగొండ (ప్రతినిధి) ప్రజా స్వేచ్ఛ**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డికి వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటాన్ని బహుకరించి అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో దశరథకు పోలీస్ స్టేషన్ లలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ ఫోటోలని బహుకరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బుగ్గ ఉదయ్, మండల యూత్ ఉపాధ్యక్షులు మహిపాల్, మైసోళ్ళ నరేష్ నవీన్ ప్రశాంత్ వెంకటేష్ వినోద్ వేణు భరత్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత భగత్ సింగ్ స్ఫూర్తితో పయనించాలి

**ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్**



**వలిగొండ (ప్రతినిధి) ప్రజా స్వేచ్ఛ**

అఖిల భారత యువజన సమాఖ్య దుప్పల్లి గ్రామ శాఖ సమావేశం బుధవారం రాత్రి కామ్రేడ్ మునుగోటి చంద్ర అధ్యక్షతన దుప్పల్లి గ్రామంలో సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏల్లంకి మహేష్ హాజరై మాట్లాడుతూ ఈనెల 28 షాహిద్ భగత్ సింగ్ 118 వ జయంతి వేడుకలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని అన్నారు షహీద్ భగత్ సింగ్ సెప్టెంబర్ 28న మన దేశంలో జన్మించారని, దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికొయ్యలను సైతం లెక్కచేయకుండా, భవిష్యత్తు తరాల కోసం బ్రిటీష్ ముష్కరులను ఎదిరించి వీరోచిత పోరాటాలు చేసి వీరమరణం పొందరన్నారు. కానీ, భగత్ సింగ్ కలలుగన్న స్వరాజ్య ఆకాంక్షలకు అనుగుణంగా నేటి విద్యార్థులు, యువత పయనుంచడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. దేశానికే ఆదర్శప్రాయుడైన భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత చెడు మార్గాలను, చెడు అలవాట్లను విడనాడాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం నూతన అఖిలభారత యువజన సమాఖ్య గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగినది. సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి కట్ల యాదగిరి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసింహాచారి, సుద్దాల సాయికుమార్, సిపిఐ నాయకులు కావేటి సుధాకర్. పాల్గొన్నారు అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు మెట్టు లక్ష్మీనారాయణ, బాలగోని రాజు, కోశాధికారి పూదూరి అశోక్, కార్యవర్గ సభ్యులు కన్నబోయిన పృథ్వీరాజ్, ఎర్ర కిరణ్, సిరబోయిన శంకర్, ఎర్ర వినయ్, అంతటి రాము, ఎల్లంకి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు

## త్రిమూర్తి సీడ్స్ వారి రైతు అవగాహన సదస్సు



**ప్రజా స్వేచ్ఛ వలిగొండ**

మండల పరిధిలోని, కమ్మ గూడెం స్టేజ్ దగ్గర రైతు. రాధారపుమహేష (9505855076) గ్రామం తుమ్మలగూడెం మండలం రామన్నపేట వ్యవసాయ పొలంలో ఐదు ఎకరాలు త్రిమూర్తి సీడ్స్ వారి 5786 రకం సాగు చేశారు ఎక్కువ పిలకలు మంచి దిగుబడి రావడంతో కంపెనీ ప్రతినిధులు జిఎం ముక్క నాసర్ రెడ్డి, డిస్టిక్ ఇంచార్జ్ మల్ల మధు ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ త్రిమూర్తి సీడ్స్ 5786 రకం చాలా బాగుంది అని ఒక్కొక్క కంకి సుమారు 400 వరకు గింజలు ఉన్నాయని ఎకరాకు 45 క్వింటాల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతు ఆశభావ వ్యక్తం చేశారు ఈ సందర్భంగా రైతులని కంపెనీ ప్రతినిధులు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది రైతులు పాల్గొన్నారు. రామన్నపేట మాజీ ఎంపీపీ పూసల బాలమణి బాల నరసింహ, మార్కెట్ డైరెక్టర్ సిద్ధ గొని వెంకటేష్, గర్దాస్ సురేష్ సత్యనారాయణ మల్లేశం లింగారెడ్డి నరసింహ దానేష్, డీలర్ రైతు ఆగ్రోస్ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టి యు డబ్ల్యు జే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు





**మెట్ పల్లి - ప్రజా స్వేచ్ఛ**

టీయూడబ్ల్యూజే(ఐజేయు) జగిత్యాల జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్, గౌరవ సలహాదారులు దాసం కిషన్, క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజరి శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పోనగాని మహేందర్, కుర్ర రాజేందర్, యానం రాకేష్, రఫీ ఉల్లా, సోహెల్, హైమద్, ముత్యాల రమేష్ , ఎండి అఫ్రోజ్, బాసెట్టి హరీష్ , విజయసాగర్, సభ్యులు ఆగ సురేష్, బొల్లం రాజు, ఆదిల్ పాషా, ఏసమేని గణేష్, ఎండి అభిద్, ఓంకార్ శ్రీనివాస్, రాజశేఖర్, అమ్ముల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగవ రోజు కాత్యాయని అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్

**గోల్డెన్ యువజన సంఘం ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు**



**ప్రజా స్వేచ్ఛ ఘట్కేసర్ ప్రతినిధి**




దేవి నవరాత్రులు పురస్కరించుకొని గురువారం రోజు ఘట్కేసర్ మున్సిపల్ పరిధి గోల్డెన్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారి ఆలయం లో ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఈ సందర్భంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ దుర్గ, లక్ష్మి, సరస్వతులు స్త్రీత్వానికి మూడు పార్శ్వాలు. ఇవి వరుసగా భూమి, సూర్యుడు, మరియు చంద్రుడు లేదా తమస్సు (జడత్వం), రజస్సు (క్రియాశీలత, ఉద్రేకము), సత్త్వము(శ్రేష్ఠం, జ్ఞానం, స్వచ్ఛత)లకు ప్రతీకలుగా ఉంటాయి. శక్తిశౌర్యాలను కాక్షించే వారు, భూమాత వంటి స్త్రీత్వ స్వరూపాలను అంటే దుర్గ లేదా కాళి వంటి వాటిని ఆరాధించాలి. ఐశ్వర్యం, భోగం లేదా ధన-కనక-వస్తు వాహనాదులను కోరుకునేవారు లక్ష్మి లేదా సూర్యుడిని ఆరాధిస్తారు. జ్ఞానం, ముక్తి లేదా నశ్వర శరీరానికి ఉండే పరిమితులను అధిగమించాలని ఆశించే వారు సరస్వతి లేదా చంద్రుడిని ఆరాధించాలి తొమ్మిది రోజుల నవరాత్రి ఈ ప్రాథమిక గుణాలను అనుసరించి వర్గీకరించబడింది. అందులో మొదటి మూడు రోజులూ దుర్గాదేవికి అంకితం, తరువాతి మూడు రోజులూ లక్ష్మికి అంకితం, అలాగే ఆఖరి మూడు రోజులూ సరస్వతికి అంకితం. పదవ రోజైన విజయదశమి, జీవితంలోని ఈ మూడు అంశాలపై పరిపూర్ణమైన విజయాన్ని సూచిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్ గోల్డెన్ యువజన సంఘం సభ్యులు రామాంజి నరేష్ కరుణాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**-25 రోజుల్లో రూ. 7లక్షల ఎల్ ఓ సి.**

**-డెఫ్ అండ్ డెం అమ్మాయికి మిషన్ కోసం రూ.7లక్షల ఎల్ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే టి.మేఘరెడ్డి**





VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr.No.10326/CMRF-LOC/2025, Dated:23-09-2025

To
The Director,
M/s GOVT ENT HOSPITAL, KOTI, HYDERABAD.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s GOVT ENT HOSPITAL, KOTI, HYDERABAD towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI DAMODAR RAJANARSIMHA C , Hon'ble MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE, SCIENCE AND TECHNOLOGY, dt.:19-09-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of NANDAMONI REVATHI, C/O BALARAJU, H.NO.9-1/7, WANAPARTHY to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.7,00,000/- (Rupees Seven Lakh Only) to undergo CONGENITAL DEAFNESS.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI DAMODAR RAJANARSIMHA C , Hon'ble MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE, SCIENCE AND TECHNOLOGY

Copy to:
NANDAMONI REVATHI, C/O BALARAJU, H.NO.9-1/7, WANAPARTHY

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

**ప్రజా స్వేచ్ఛ జిల్లా ప్రతినిధి.**

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. గత నెల రోజుల క్రితం వనపర్తి పట్టణం రాయి గడ్డలోని నందమోని బాలరాజు కుమార్తె రేవతి వివాహానికి హాజరయ్యారు. ఈ సమయంలో పెళ్లి కుమార్తె రేవతి పుట్టుక నుంచి డెఫ్ ఫ్ అండ్ డెం బాధితురాలు అని తెలుసుకున్నా, ఆయన మనస్సు చెల్లించిపోయింది. తాను మాట్లాడే మాటలు వినలేకపోయినా ఆ పెళ్లికూతురుకు తన వంతు సహాయంగా ఆమెకు కావలసిన మిషన్ను ఎంత విలువైన సరే ఇప్పిస్తానని మాట ఇచ్చారు. అందుకు అనుగుణంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఎమ్మెల్యే కేవలం నెల రోజుల్లో అత్యాధునిక "కాక్లేర్ ఇంప్లాంట్" మిషన్ కు సంబంధించి రూ. 7లక్షల విలువైన ఎల్ ఓ సి నీ మంజూరు చేయించారు. కొత్తగా పెళ్లి చేసుకున్న తన కుమార్తె ఎదుటివారి మాటలు వినలేక పోవడం వల్ల తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటుందనీ ప్రతిక్షణం కుమిలి పోతున్న తమకు భగవంతుడు రూపంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి 7లక్షల రూపాయల ఎల్ ఓ సి నీ మంజూరు చేయించడం పట్ల కుటుంబ సభ్యులు మనస్ఫూర్తిగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ కి ఎమ్మెల్యే మేఘారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం వస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**మెట్ పల్లి ప్రజా స్వేచ్ఛ**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని ఏకైక పరిశ్రమ అయిన ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ కోసం వస్తున్న మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన అధికారులు ఇండస్ట్రీయల్ ప్రిన్సిపాల్ సెక్రటరీ, అగ్రికల్చర్ ప్రిన్సిపల్ సెక్రటరీ, జగిత్యాల జిల్లా కలెక్టర్ రేపు అనగా 26/09/2025 రోజున వస్తున్న సందర్భంగా మన షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ కోసం పాటుపడ్డ ప్రతీ ఒక్క ఉద్యమకారులు, కార్మిక కుటుంబాలు రైతులు వేంపేట్ గ్రామం దగ్గరలో గల svs ఫంక్షన్ హాల్ లో రైతులతో అధికారుల ముఖాముఖి కార్యక్రమానికి వచ్చి మన అభిప్రాయాలు చెప్పవలసిందిగా కోరుతున్నాము. ముఖ్యంగా షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ కోసం నాతోపాటు కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు అలాగే శుభాకాంక్షలు తెలియజేస్తూ షుగర్ ఫ్యాక్టరీ రీ ఓపెన్ కావడం వల్ల కేవలం రైతులే కాకుండా, కార్మికులు చుట్టుపక్కల గ్రామాలు అన్నీ రకాలుగా లబ్ధి పొందుతారని రేపటి కార్యక్రమానికి వచ్చి అభిప్రాయాలు మాత్రమే చెప్పాలని, అధికారులు అనుకున్నట్టు 10000 ఎకరాలు పైన చెరుకు సాగు విస్తీర్ణం ఉంటుందని ప్రతీ ఒక రైతు ఫ్యాక్టరీ ఓపెన్ కావాలని కోరుకుంటున్నారని తెలియజేయాలి. వచ్చే అధికారులకు మన ఇన్నేళ్ల పోరాట ఉద్దేశ్యం చెప్పాలని ఇందులో రాజకీయ దురుద్దేశాలు లేకుండా ప్రతీ ఒక్కరూ సానుకూలంగా ఫ్యాక్టరీ పునరుద్దరణ మాత్రమే ధ్యేయంగా అభిప్రాయాలు చెప్పాలని షుగర్ ఫ్యాక్టరీ పునరోద్దరణ ఉద్యమకారుడు గోరుమంతుల ప్రవీణ్ కుమార్ స్థానిక రైతులను రైతు నాయకులను, అన్నీ పార్టీల నాయకులను కోరారు.

## అంతర్ ప్రాంగణ క్రీడా పోటీలలో సత్తా చాటిన గీతం




**పటాన్ చేరు- ప్రజా స్వేచ్ఛ**

గీతం వ్యవస్థాపకుడు డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి స్మారక అంతర్ ప్రాంగణ క్రీడా పోటీలు (ఇంటర్ క్యాంపస్ టోర్నమెంట్), ప్రతిభావంతుల ఎంపికలో గీతం హైదరాబాదు ప్రాంగణ విద్యార్థులు ప్రతిభను చాటిచెప్పారు. గీతం విశాఖపట్నం, హైదరాబాదు, బెంగళూరు.. మూడు ప్రాంగణాల ప్రతిభావంతులైన విద్యార్థి అథ్లెట్లను ఈ పోటీలు ఒకచోటకు చేర్చాయి గీతం హైదరాబాదు జట్లు అథ్లెటిక్స్, టీమ్ గేమ్ లతో పాటు రాకెట్ క్రీడలలో కూడా పతకాలు సాధించడం ద్వారా అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. అథ్లెటిక్స్ లో వంద, రెండు వందలు, 1500 మీటర్ల పరుగు పోటీలు, షాట్ పుట్, పురుషులు-మహిళల 4%ఇ%100 మీటర్ల రిలేలలో పతకాలు సాధించారు. జట్టుగా పోటీపడే క్రీడలలో, హైదరాబాదు పురుషుల జట్లు క్రికెట్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, మహిళల జట్టు వాలీబాల్ లో రజత పతకాలు సాధించాయి. కబడ్డీలో పురుషులు స్వర్ణం, మహిళలు రజతం సాధించారు. ఇక మహిళల పికిల్ బాల్, బ్యాడ్మింటన్ పోటీలలో స్వర్ణం గెలుచుకోగా, పురుషుల పికిల్ బాల్, టేబుల్ టెన్నిస్, చెస్ లలో బలమైన పోడియం ఫినిషింగ్ లతో రజతం సాధించారు. అంతేగా, గీతం హైదరాబాదు ప్రాంగణం నుంచి 33 మంది విద్యార్థులు దక్షిణ భారత ప్రాంతీయ (సౌత్ జోన్) పోటీలలో గీతం వర్సిటీకి ప్రాతినిధ్యం వహించడానికి ఎంపికయ్యారు.

# బిజినెస్

## వరుసగా ఐదోరోజు నష్టాల్లోనే..


### 555 పాయింట్లు పతనమైన సెన్సెక్స్..!




దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదోరోజు నష్టపోయాయి. మెటల్ సూచీలు మినహా మిగతా రంగాల్లో అమ్మకాలతో మార్కెట్లు ఒత్తిడికి గురయ్యాయి. ట్రంప్ హెచ్1బీ పాలసీ నేపథ్యంలో మరోసారి ఐటీ స్టాక్స్ భారీగా పతనమయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,574.31 పాయింట్ల నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,092.89 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. 81,840.73 పాయింట్ల గరిష్టానికి చేరుకుంది. చివరగా 555.95 పాయింట్లు పతనమై.. 81,159.68 వద్ద స్థిరపడింది. 166.05 పాయింట్లు తగ్గి.. 24,890.85 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు దాదాపు 1,405 షేర్లు లాభపడగా.. 2,586 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో టాటా మోటార్స్, ట్రెంట్, శ్రీరామ్ ఫైనాన్స్, టీసీఎస్, పవర్ గ్రిడ్ నష్టాలను చవిచూశాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, హిందాల్కో, యాక్సిస్ బ్యాంక్, ఓఎన్‌జీసీ, హీరో మోటోకార్ప్ లాభపడ్డాయి.రంగాల వారీగా చూస్తే మెటల్ 0.22 శాతం లాభపడగా.. మిగతా అన్ని సూచీలు కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఆటో, పవర్, రియాల్టీ ఒక్కొక్కటి ఒకశాతం వరకు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.7శాతం తగ్గాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని యూఎస్ సర్కారు ఇటీవల హెచ్1బీ వీసాపై చేసిన ప్రకటన ఐటీ కంపెనీల షేర్లు నష్టాలను పెంచింది. ఇప్పటివరకు వరుసగా ఐదు సెషన్లలో నష్టాలను నమోదు చేయడంలో ఈ ఇండెక్స్ ఇప్పుడు 6శాతానికిపైగా పడిపోయింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ షేర్లు ఇండెక్స్‌లో అత్యధికంగా నష్టపోయాయి. 2.5 శాతానికి పైగా పడిపోయి 52 వారాల కనిష్ట స్థాయి రూ.2,956.90కి చేరుకున్నాయి. పెర్సిస్టెంట్ సిస్టమ్స్, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు దాదాపు 2శాతం తగ్గాయి. విప్రో, కోఫోర్జ్ షేర్లు ఒక్కొక్కటి ఒకశాతం తగ్గుముఖం పట్టాయి.

## మైక్రోసాఫ్ట్, ఆపిల్‌కు చెక్‌పెట్టేందుకు.. ఆండ్రాయిడ్ ఓఎస్‌తో పీసీని తీసుకురానున్న గూగుల్..!

ప్రస్తుతం అందరికీ కంప్యూటర్లు అనగానే గుర్తుకు వచ్చేది మైక్రోసాఫ్ట్ ఆపరేటింగ్ సిస్టమ్. స్మార్ట్ ఫోన్ అనగానే గుర్తుకు వచ్చేది ఆండ్రాయిడ్ ఓఎస్. మీరు ఆండ్రాయిడ్ ప్రియులైతే మీకో గుడ్‌న్యూస్. త్వరలో ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌తో నడిచే కంప్యూటర్లు రాబోతున్నాయి. ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ ఆండ్రాయిడ్ పీసీని అభివృద్ధి చేస్తున్నట్లు ప్రకటించింది. అంటే ఇకపై మొబైల్ తరహా ఓఎస్ కంప్యూటర్, ల్యాప్‌టాప్‌ల్లో తీసుకురాబోతుందన్నమాట. వాస్తవానికి ప్రస్తుతం కంప్యూటర్ల ఓఎస్ విషయంలో మైక్రోసాఫ్ట్‌తో పాటు ఆపిల్ మ్యాక్ ఓఎస్ హవా కొనసాగుతున్నది. గూగుల్ క్రోమ్ ఓఎస్ పేరుతో ఆపరేటింగ్ సిస్టమ్‌ను తీసుకువచ్చేందుకు ప్రయత్నించినా పెద్దగా ఆకట్టుకోలేకపోయింది.తాజాగా ఈ రెండు దిగ్గజ సంస్థలకు పోటీ ఇచ్చేందుకు మరోసారి పీసీ ఓఎస్‌పై దృష్టి పెట్టి ఆండ్రాయిడ్ ఓఎస్‌పై పని చేస్తోంది. ఆండ్రాయిడ్, క్రోమ్ ఓఎస్‌లను విలీనం చేయనున్నది. ఈ విషయాన్ని హవాయిలో జరిగిన స్నాప్‌డ్రాగన్ సమ్మిట్‌లో గూగుల్ ప్రతినిధి ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ రెండింటిని విలీనం చేయనున్నారని గతంలోనూ రూమర్స్ వినిపించాయి. క్వాల్కామ్ సీఈవో క్రిస్టియానో అమోన్‌తో సంభాషణల సందర్భంగా గూగుల్ ప్లాట్‌ఫారమ్, డివైజెస్ చీఫ్ రిక్ ఓస్టర్‌లో ఈ విషయాన్ని ధ్రువీకరించారు.గతంలో తాము పీసీలు, స్మార్ట్‌ఫోన్ల కోసం పూర్తిగా వేర్వేరు వ్యవస్థలను తీసుకువచ్చాయని.. కానీ, రెండింటినీ విలీనం చేసేందుకు ఓ ప్రాజెక్ట్‌ను ప్రారంభించామన్నారు. తమ పీసీ, డెస్క్‌టాప్ కంప్యూటింగ్ సిస్టమ్‌లకు సాధారణమైన సాంకేతిక పునాదిని నిర్మిస్తున్నామని ఓస్టర్‌లో పేర్కొన్నారు. ఇది కొత్త దశ ఏఐని మరింత మెరుగుపరుస్తుందని ఓస్టర్‌లో తెలిపారు. ఏఐ జెమిని మోడల్, గూగుల్ అసిస్టెంట్, పీసీ స్పేస్‌లో మొత్తం డెవలపర్ కమ్యూనిటీని ఉపయోగించుకునే మరొక మార్గమని.. ప్రతి




కంప్యూటింగ్ వర్గంలోని ప్రజలకు ఆండ్రాయిడ్ సేవలు అందించగల మరో మార్గమని తాను భావిస్తున్నాన్నారు. క్వాల్కామ్ సీఈవో క్రిస్టియాలో గూగుల్ ప్రాజెక్టును ప్రశంసిస్తూ అద్భుతమని పేర్కొన్నారు. తాను దాన్ని చూశానని.. మొబైల్, పీసీలను విలీనం చేయాలనే కలను నెరవేరుస్తుందన్నారు. గూగుల్ గతంలో క్రోమ్‌ఓఎస్, ఆండ్రాయిడ్‌లను ఒకే ప్లాట్‌ఫామ్‌లోకి విలీనం చేయాలని కోరుకుంటున్నట్లుగా గతంలో ప్రకటించింది.ఈ కొత్త ఆండ్రాయిడ్ పీసీ ప్రాజెక్ట్ ఆ దిశలో ప్రధాన అడుగు కావొచ్చని టెక్ నిపుణులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా.. క్వాల్కమ్ మరో కీలక ప్రకటన చేసింది. త్వరలో కొత్త స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ జెన్ 5 చిప్‌సెట్‌ను తీసుకువస్తున్నట్లు ప్రకటించింది. ఈ చిప్‌సెట్ వచ్చే ఏడాది అనేక హై-ఎండ్ ఆండ్రాయిడ్ ఫోన్లలో రానున్నది. షియోమి తన షియోమి 17 సిరీస్‌లో ఈ చిప్‌సెట్‌ను ఉపయోగించనున్నట్లు ధ్రువీకరించింది. వన్ ప్లస్ 15, ఐక్యూ 15, రియల్ మీ 8 ప్రోమవంటి ఇతర డివైజ్‌లు సైతం ఇదే ప్రాసెస్‌తో వచ్చే అవకాశం ఉంది.

## టాప్‌గేర్‌లో మారుతి నవరాత్రి సేల్స్


**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25**

కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ వాహన విక్రయాలు టాప్‌గేర్‌లో దూసుకుపోయాయి. ప్రస్తుత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు 75 వేల యూనిట్ల వాహనాలను విక్రయించింది.జీఎస్టీ తగ్గింపుతో చిన్న కార్ల ధరలు భారీగా తగ్గడంతో వాహన విక్రయాలకు కలిసొచ్చింది. గతంలో రోజుకు 40 వేల నుంచి 45 వేల వరకు ఎంక్వైరీలు వస్తుండగా, ప్రస్తుతం ఇది 80 వేలకు చేరుకున్నదని, అలాగే రోజు 18 వేల బుకింగ్‌లు జరుగుతున్నాయని మారుతి సుజుకీ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి పార్థో బెనర్జీ తెలిపారు.



## పాటిదార్ త్యాగం.. అయ్యర్‌కు వన్డే జట్టు పగ్గాలు..!

భారత మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ వన్డే పగ్గాలు అందుకున్నాడు. ఇండియా 'ఏ' జట్టు సారథిగా ఒకే ఒక టెస్టు మ్యాచ్ ఆడిన అయ్యర్‌ను కెప్టెన్‌గా చేశారు సెలెక్టర్లు. ఆస్ట్రేలియా 'ఏ'తో జరుగబోయే మూడు వన్డేల సిరీస్‌లో అయ్యర్ సారథిగా బరిలోకి దిగనున్నాడు. మామూలుగా అయితే రజత్ పాటిదార్ కెప్టెన్‌గా వ్యవహరించాల్సింది. కానీ, అయ్యర్ కోసం అతడు తన పదవిని త్యాగం చేశాడు. రెండు, మూడు మ్యాచ్‌లకు ఇండియా ఏ సారథిగా ఉండాల్సిన తిలక్ వర్మ సర్పంచ్ సాబ్‌కు డిప్యూటీగా కొనసాగుతాడు.ఆసియా కప్ స్క్వాడ్‌లో అయ్యర్‌కు చోటు కల్పించని సెలెక్టర్లు.. అతడిని శాంతపరిచేందుకు ఇండియా ఏ జట్టుకు కెప్టెన్‌ను చేశారు. కానీ, అతడు మాత్రం ఆస్ట్రేలియా ఏ జట్టుతో ఒకే ఒక నాలుగు రోజుల మ్యాచ్ ఆడాడు. మ్యాచ్ అనంతరం తాను ఫిట్‌గా లేనందున టెస్టుల నుంచి



కొన్ని రోజులు విశ్రాంతి కావాలని బీసీసీఐ లేఖ రాశాడు. అతడి లేఖ అందిన వెంటే బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. టెస్టుల నుంచి బ్రేక్ ఇస్తూ వన్డే సిరీస్‌కు సారథిగా ఎంపిక చేసింది.స్వదేశంలో సెప్టెంబర్ 30 నుంచి ఆస్ట్రేలియా ఏ జట్టుతో జరుగబోయే మూడు వన్డేల సిరీస్‌లో ఇండియా ఏను అయ్యర్ నడిపించనున్నాడు. దాంతో, ఇదివరకే కెప్టెన్‌గా ప్రకటించిన పాటిదార్‌కు ఇరానీ కప్‌లో విదర్భ నాయకుడిగా బాధ్యతలు అప్పగించింది. భారత్ ఏ, ఆస్ట్రేలియా జట్ల మధ్య సెప్టెంబర్ 30న కాన్పూర్‌లో తొలి మ్యాచ్ జరుగనుంది. అనంతరం ఇదే వేదికపై మిగతా రెండు వన్డేల్లో ఇరుజట్లు తలపడుతాయి.

**ఇండియా ఏ స్క్వాడ్ (తొలి వన్డేకు)**

శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), ప్రభ్‌సిమ్రాన్ సింగ్(వికెట్ కీపర్), రియాన్ పరాగ్, ఆయుష్ బదొని, సూర్యాన్ష్ షెడ్గే, విప్రజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జప్‌నీత్ సింగ్, యుధ్‌వీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పొరెల్(వికెట్ కీపర్), ప్రియాన్ష్ ఆర్య, సిమర్జిత్ సింగ్.

**ఇండియా ఏ స్క్వాడ్ (రెండు, మూడో వన్డేలకు)**

శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ(వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, ప్రభ్‌సిమ్రాన్ సింగ్(వికెట్ కీపర్), రియాన్ పరాగ్, ఆయుష్ బదొని, సూర్యాన్ష్ షెడ్గే, విప్రజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జప్‌నీత్ సింగ్, యుధ్‌వీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పొరెల్(వికెట్ కీపర్), హర్షిత్ రానా, అర్ష్‌దీప్ సింగ్.

# స్పోర్ట్స్

## రౌఫ్, ఫర్హాన్‌పై ఫిర్యాదు చేసిన బీసీసీఐ




**దుబాయ్:** ఆసియాకప్ లో గత ఆదివారం సూపర్ ఫోర్ మ్యాచ్‌లో భాగంగా ఇండియా, పాకిస్థాన్ జట్లు తలపడిన విషయం తెలిసిందే.ఆ మ్యాచ్‌లో పాకిస్థాన్ ఆటగాళ్లు హరీస్ రౌఫ్, షాహిబ్జాద ఫర్హాన్ ప్రవర్తించిన తీరును భారత్ ఖండించింది. ఈ నేపథ్యంలో ఐసీసీ వద్ద అధికారికంగా ఫిర్యాదు నమోదు చేసింది. బుధవారం రోజున ఆ ఫిర్యాదు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఐసీసీకి ఈమెయిల్ ద్వారా ఆ ఫిర్యాదు చేశారు. ఒకవేళ లిఖితపూర్వకంగా ఫర్హాన్, రౌఫ్‌లు ఆ ఆరోపణలను ఖండిస్తే అప్పుడు ఐసీసీ దీనిపై దర్యాప్తు చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఐసీసీ ఎలైట్ ప్యానెల్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ ముందు ఆ ఇద్దరూ విచారణకు హాజరుకావాల్సి ఉంటుంది.పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కూడా ఐసీసీ ముందు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు వ్యతిరేకంగా అధికారికంగా ఫిర్యాదు నమోదు చేసినట్లు తెలుస్తోంది. పెహల్గామ్ ఉగ్రవాద దాడిలో మరణించిన వారికి సంఘీభావంగా పాక్ ఆటగాళ్లతో కరచాలనం చేయలేదని కెప్టెన్ సూర్య పేర్కొన్న విషయం తెలిసిందే. సూర్య చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ఉన్నట్లు పీసీబీ ఆరోపించింది.సెప్టెంబర్ 21వ తేదీన జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ బౌండరీ లైన్ వద్ద రౌఫ్ కొన్ని సంకేతాలు చేశాడు. చేతి వేళ్లతో 6-0 చూపిస్తూ, విమానాలు కూలినట్లు సంజ్ఞ చేశాడు. గిల్, అభిషేక్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు వారితో వాగ్వాదానికి దిగాడు. ఇదే మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ చేసిన ఫర్హాన్.. సెలబ్రేషన్‌లో భాగంగా తన బ్యాట్‌తో గన్ ఫైరింగ్ చేస్తున్నట్లు ఫోజు పెట్టాడు. ఐసీసీ ముందు ఆ ఇద్దరు ప్లేయర్లు వివరణ ఇవ్వకుంటే వాళ్లు ప్రవర్తనా నియమావళి కింద శిక్ష ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి.ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ చైర్మెన్ మోషిన్ నఖ్వీ కూడా బుధవారం తన ఎక్స్ అకౌంట్‌లో ఓ వీడియోను పోస్టు చేశాడు. క్రిస్టియానా రోనాల్డోకు చెందిన స్లో మోషన్ వీడియోను పోస్టు చేశారు. విమానం అకస్మాత్తుగా కూలుతున్నట్లు ఆ వీడియోలో రోనాల్డ్ సంకేతం ఇస్తాడు. రౌఫ్ కూడా ఇలాంటి సంజ్ఞ చేశాడు.

## ఫైనల్‌కు పాక్

### బంగ్లాపై విజయం
### భారత్‌తో ఆసియా టైటిల్ పోరు

**దుబాయ్**

ఆసియాకప్‌లో పాకిస్థాన్ ఫైనల్లోకి ప్రవేశించింది. గురువారం జరిగిన సూపర్-4 పోరులో పాక్ 11 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. పాక్ నిర్దేశించిన 136 పరుగుల లక్ష్యఛేదనలో బంగ్లా 20 ఓవర్లలో 124/9 స్కోరుకు పరిమితమైంది. షమీమ్ హుస్సేన్(30) ఒంటరిపోరాటం జట్టును గెలిపించలేకపోయింది. అఫ్రిదీ(3/17), రవూఫ్(3/33)..బంగ్లా పతనంలో కీలకమయ్యారు. తొలుత పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 135/8 స్కోరు చేసింది. హారిస్(31), నవాజ్(25) రాణించారు. తస్కిన్ అహ్మద్(3/28) మూడు వికెట్లు తీయగా, మెహదీహసన్, రిశాద్ రెండేసి వికెట్లు పడగొట్టారు. ఆదివారం భారత్, పాకిస్థాన్ మధ్య ఆసియా టైటిల్ పోరు జరుగనుంది.

**బంగ్లా పోరాడినా:**

పాక్ నిర్దేశించిన లక్ష్యఛేదనలో బంగ్లాను మొదటి ఓవర్‌లోనే ఓపెనర్ పర్వేజ్ హుస్సేన్(0)ను ఔట్ చేయడం ద్వారా అఫ్రిదీ దెబ్బతీశాడు.సైఫ్ హసన్



ఒకింత తడబడటంతో బంగ్లాకు మెరుగైన శుభారంభం దక్కలేదు. అఫ్రిదీ తన మూడో ఓవర్‌లో తౌహిద్(5)ను ఔట్ చేయగా, సైఫ్(18)ను రవూఫ్ పెవిలియన్ పంపడంతో బంగ్లా కష్టాలు రెట్టింపయ్యాయి. వీరిని అనుసరిస్తూ మెహదీ (11), నురుల్ (16) వెంటనే వెంటనే ఔటయ్యారు. ఈ దశలో షమీమ్ హుస్సేన్(30) ఒంటరిపోరాటం చేశాడు. ఏడో వికెట్‌కు తంజిమ్‌తో కలిసి కీలకమైన 24 పరుగులు జోడించాడు. ఆఖరి ఓవర్‌లో 23 పరుగులు అవసరమైన దశలో రిషాద్(16 నాటౌట్) ఫోర్, సిక్స్‌తో ఆశలు రేపినా లాభం లేకపోయింది.

**పాక్ కట్టడి:**

పాకిస్థాన్ బ్యాటింగ్ ఘోరంగా తడబడింది. టాస్ గెలిచిన బంగ్లాదేశ్..పాక్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. తస్కిన్ ఇన్నింగ్స్ తొలి ఓవర్ నాలుగో బంతికి ఓపెనర్ ఫర్హాన్(4) మొదటి వికెట్‌గా వెనుదిరిగాడు. టోర్నీలో మంచి ఫామ్‌మీదున్న ఫర్హాన్..షాట్ ఆడే క్రమంలో పాయింట్‌లో ఉన్న రిషాద్ హుస్సేన్ చేతికి చిక్కాడు. దీంతో 4 పరుగులకే పాక్ వికెట్ల ఖాతా మొదలైంది. ఫస్ట్‌డౌన్‌లో వచ్చిన ఆయూబ్(0) టోర్నీలో నాలుగోసారి డకౌట్‌గా వెనుదిరిగాడు. ఆదిలోనే కీలక వికెట్లు కోల్పోయిన ఒత్తిడిలో ఉన్న పాక్‌కు పరుగుల రాక కష్టమైంది. పవర్ ప్లే ముగిసే సరికి పాక్ రెండు వికెట్లు కోల్పోయి 27 పరుగులకు పరిమితమైంది. దెబ్బమీద దెబ్బ అన్నట్లు 7వ ఓవర్‌లో రిషాద్ బౌలింగ్‌లో ఫకర్ జమాన్(13) మూడో వికెట్‌గా ఔటయ్యాడు

# అల్లు అర్జున్ వల్లే నాకు ఈ క్రేజ్ వచ్చింది..

ఇరవైఏండ్ల సుదీర్ఘ కెరీర్‌లో ఎన్నో హిట్ చిత్రాల్లో భాగమైంది అగ్ర కథానాయిక తమన్నా. హీరోయిన్‌గా రాణిస్తూనే మరోవైపు ప్రత్యేక గీతాల ద్వారా యూత్‌లో క్రేజ్ దక్కించుకుంది. ఇటీవలకాలంలో 'స్త్రీ-2' చిత్రంలో 'ఆజ్ కీ రాత్..' పాట బాగా పాపులర్ అయింది. తమన్నా నటించిన 'డూ యూ వాన్నా పార్ట్‌నర్' అనే వెబ్‌సిరీస్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్నది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో డ్యాన్స్‌లో తన ప్రతిభకు కారణం అల్లు అర్జున్ అని వెల్లడించింది."బద్రీనాథ్' టైంలో డ్యాన్స్ విషయంలో బన్నీ బాగా ఎంకరేజ్ చేశారు. మంచి పర్‌ఫెక్షన్‌తో డ్యాన్స్ ఎలా చేయాలో అతని నుంచి నేర్చుకున్నా. ఆ సినిమా తర్వాత నాకు డ్యాన్స్ పరంగా చాలా ఆఫర్లొచ్చాయి. స్పెషల్ సాంగ్స్‌తో కూడా పాపులర్ అయ్యాను' అని చెప్పింది తమన్నా. ఈ ఏడాది 'ఓదెల-2' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది తమన్నా. ప్రస్తుతం ఈ భామ హిందీలో నాలుగు చిత్రాల్లో నటిస్తూ బిగా ఉంది.








# గూస్‌బంప్స్ తెప్పించేలా సుధీర్ బాబు సోల్ ఆఫ్ జటాధర ట్రాక్

టాలీవుడ్ యాక్టర్ సుధీర్ బాబు నటిస్తోన్న సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ జటాధర . వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ తెలుగు, హిందీ బైలింగ్యువల్ సినిమాగా తెరకెక్కుతోంది. ఈ మూవీని నవంబర్ 7న తెలుగు, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇటీవలే ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రం నుంచి ఫస్ట్ సింగిల్ సోల్ ఆఫ్ జటాధర ట్రాక్ ప్రోమోను విడుదల చేశారు.ఓం నమ : శివాయ్ అంటూ సాగుతున్న సోల్ జటాధర ప్రోమో గూస్‌బంప్స్ తెప్పిస్తూ సినిమాకే హైలెట్‌గా నిలువనుందని చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లలో ఓ వైపు శివుడు మరోవైపు చేతిలో త్రిశూలాన్ని పట్టుకున్న సుధీర్‌బాబు, ఇంకోవైపు ఉగ్రరూపంలో కనిపిస్తున్న సోనాక్షి సిన్హా లుక్స్ సినిమా క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి.ఈ చిత్రంలో బాలీవుడ్ భామ సోనాక్షి సిన్హా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. శిల్పా శిరోద్కర్ కీలక పాత్ర పోషిస్తోంది. హరోం హర, మా నాన్న సూపర్ హీరో సినిమాలు ఊహించని స్థాయిలో ఢీలా పడిపోయాయి. సుధీర్ బాబు ఇక తన ఆశలన్నీ జటాధర ఈ సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ సినిమాపైనే పెట్టుకున్నాడు.

# సమంత ధరించిన లగ్జరీ వాచ్ చూశారా.

## రేటు ఎంతో తెలిస్తే ఉలిక్కిపడతారు..!

తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో తన నటనతో పాటు స్టైలిష్ ఫ్యాషన్ సెన్సేషన్‌గా నిలిచిన అందాల తార సమంత తాజాగా కొత్త లగ్జరీ వాచ్ ధరించి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. ఇటీవల సమంత సినిమాల కన్నా కూడా బ్రాండ్లని ప్రమోట్ చేస్తూ ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. తాజాగా ఒక లగ్జరీ వాచ్ ను ధరించిన సామ్ అందుకు సంబంధించిన ఫొటోలను షేర్ చేయగా,ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.అయితే సమంత ధరించిన ఆ వాచ్ అందరి దృష్టిని ఆకర్షించగా, అది ఏ కంపెనీది..? దాని ధర ఎంత ? అంటూ గూగుల్ లో ఆరా తీస్తున్నారు . ఈ క్రమంలో సమంత ధరించిన వాచ్ ట్రాపెజ్ ఆకారంలో ఉండే పియాజెట్ 60 జువెలరీ వాచ్ కాగా , దీని రేటు సుమారు రూ.30 లక్షలకు పైగా ఉంటుందని తెలుస్తోంది.ఇది తెలుసుకున్న నెటిజన్లు అవాక్కవుతున్నారు. గతంలోనూ సమంత పలు స్టైలిష్ అండ్ లగ్జరీ వాచెస్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె ఎక్కువగా బల్గారీ సర్పెంటీ వాచ్ (రూ. 45 లక్షలకు పైగానే) ధరించి కనిపిస్తుంటుంది. మొత్తానికి సమంత ఈ కొత్త వాచ్‌తో హాట్ టాపిక్ అయింది. ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న "మా ఇంటి బంగారం" సినిమాలో నటిస్తోంది. అంతేకాదు, రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొందుతోన్న వెబ్ సిరీస్ "రక్త బ్రహ్మాండ్" లోనూ సమంత తన నటనా ప్రతిభను చాటేందుకు కృషి చేస్తుంది.ఇకపోతే సమంత-రాజ్ జంట ప్రేమ వ్యవహారం ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ముంబై బాంద్రాలోని ఓ జిమ్ నుంచి కలిసి బయటకు రావడం, ఒకే కారులో వెళ్లిపోవడం వంటివి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఇద్దరి మధ్య ఏదో నడుస్తుందని, త్వరలోనే వివాహం చేసుకోవడం ఖాయం అని అంటున్నారు. కొన్నాళ్లుగా వీరి రిలేషన్ గురించి అనేక వార్తలు వస్తున్నా కూడా సమంత కాని, రాజ్ కాని స్పందించింది లేదు.

# ఓజీలో నేహాశెట్టి స్పెషల్ సాంగ్ కట్..

## ఇంతకీ ఎందుకు తీసేశారో మరి..?

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటించిన పాన్ ఇండియా గ్యాంగ్ స్టర్ డ్రామా ఓజీ. సుజిత్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ నేడు ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై సక్సెస్‌ఫుల్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుంచగా.. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రలు పోషించారు.ఓజీ కోసం డీజే టిల్లు భామ నేహాశెట్టిపై ఓ స్పెషల్ సాంగ్ షూట్ చేశారని తెలిసిందే. ఈ విషయాన్ని ఓ ఈవెంట్‌లో నేహాశెట్టి స్వయంగా వెల్లడించింది. అయితే ఓజీ ఫైనల్ కట్‌లో మాత్రం స్పెషల్ సాంగ్ మిస్సయింది. ఇంతకీ ఈ పాటను పెట్టకపోవడం వెనుకున్న కారణమేంటనేది తెలియాల్సి ఉండగా.. దీనికి సంబంధించిన మరో కథనం నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఓజీ 2 కూడా ఉండబోతుందని సినిమా ఎండింగ్‌లో ప్రకటించారు మేకర్స్. నేహా శెట్టిపై వచ్చే పాటను సీక్వెల్ కోసం రిజర్వ్ చేసి ఉంచారన్న వార్త ఇప్పుడు మూవీ లవర్స్‌లో ఆసక్తి రేకెత్తిస్తోంది. మరి దీనిపై మేకర్స్ రాబోయే రోజుల్లో ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. ఓజీని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మించారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.





# వడ చెన్నై 2 షూటింగ్ మొదలయ్యేది అప్పుడే..

ధనుష్-వెట్రిమారన్ కాంబినేషన్ అంటే వెంటనే గుర్తొచ్చే సినిమా వడ చెన్నై. గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో 2018లో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఈ ఇద్దరు మరోసారి సీక్వెల్ ప్రాజెక్ట్ వడ చెన్నై 2 తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారని ఇప్పటికే వార్తలు రౌండప్ చేస్తున్నాయి.శింబుతో చేయబోతున్న సినిమా త్వరలోనే మొదలవుతుందని.. ఈ మూవీ పూర్తవగానే వడ చెన్నై 2ను సెట్స్‌పైకి తీసుకెళ్లనున్నట్టు వెట్రిమారన్ క్లారిటీ కూడా గతంలో ఇచ్చాడు. తాజాగా ధనుష్ అధికారికంగా వడ చెన్నై 2 సినిమా గురించి ప్రకటించి అభిమానుల్లో నెలకొన్న డైలమాకు చెక్ పెట్టాడు. ప్రస్తుతం ఇడ్లీ కడై ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు ధనుష్.ప్రమోషనల్ ఈవెంట్‌లో సీక్వెల్ గురించి ధనుష్ మాట్లాడుతూ.. వడ చెన్నై 2 షూటింగ్ 2026లో మొదలవుతుంది. ఈ మూవీని 2027లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని చెప్పాడు. చాలా కాలంగా ఎదురుచూస్తున్న వడ చెన్నై 2పై తమ ఫేవరేట్ స్టార్ యాక్టర్ నుంచే స్పష్టత ఇవ్వడంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.వడ చెన్నై ఫస్ట్ పార్టులో ఆండ్రియా, అమీర్, కిశోర్, సముద్రఖని, ఐశ్వర్య రాజేశ్ ఇతర కీలక పాత్రల్లో నటించగా.. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ డైరెక్టర్. కాగా మరి సీక్వెల్‌లో ఎవరెవరు సిల్వర్ స్క్రీన్‌పై మెరువబోతున్నారనేది ఆసక్తిగా నెలకొంది.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492